
సాక్షి 24|7
చిత్తూరు
ఆదివారం 13-8-2017

లెఫ్ట్... రైట్...

చూశారా..మన జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాజశేఖర్ బాబు ఫైళ్లపై ఎలా సంతకాలు పెట్టేస్తున్నారో..ఇందులో కొత్తేముంది అనుకుంటున్నారా.... జాగ్రత్తగా మరోసారి చూడండి.. ఆయన కుడి చేత్తో కాకుండా ఎడమ చేతితో చకచకా రాసుకుపోతున్నారు.. ఎడమచేతితో ఏపనైనా అవలీలగా చేయగలనంటున్నారీ పోలీసు అధికారి..



SUNDAY SPECIAL

నేడు లెఫ్ట్‌హ్యాండర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం సెంటర్‌స్ప్రెడ్‌లో...



గాల్లో తేలినట్టుందే...

ఈ బైకుల్ని చూస్తుంటే గగుర్పాటు కలుగుతుంది. రెప్పవాసిలో పక్కనుంచి రెండు వాహనాలు రయ్‌మంటూ దూసుకుపోవడమంటే ఆషామాషీ కాదు. సాహసంతో ..కఠోర సాధనతో చేసే కసరత్తు ఇది..పంద్రాగస్టు వేడుకల కోసం చేస్తున్న రిహార్సల్స్‌లో భాగమిది. రాష్ట్ర స్థాయిలో పంద్రాగస్టు వేడుకల కోసం చేస్తున్న సాహస విన్యాసాలు మంగళవారం తిరుపతివాసులకు కనువిందు చేయనున్నాయి. ఎస్వీ యూనివర్శిటీ మైదానం వేదికగా చేసే సంబరాల కోసం ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. - సాక్షి, తిరుపతి

జలమా.. గరళమా

- ప్రజలకు అందని పరిశుద్ధ నీరు
- పలుచోట్ల పైపుల లీకేజీలు
- నీటి నాణ్యతా పరీక్షలు గాలికి
- రోగాలకు కారణమవుతున్న వైనం




పలమనేరు మండలంలోని దుగ్గినవారిపల్లిలో కలుషితమైన నీటిని వడగట్టి పట్టుకుంటున్న మహిళలు

ఫ్లోరైడ్ సమస్య ఉన్న ప్రాంతాలు
బి.కొత్తకోట, సీటీఎం, ములకల చెరువు

వాటర్ క్వాలిటీ మోనిటరింగ్ ల్యాబ్స్: 4
(చిత్తూరు, మదనపల్లి, తిరుపతి, సత్యవేడు)


మొత్తం గ్రామాలు 12,350
కలుషిత నీటి గ్రామాలు 4,100
రక్షిత మంచినీటి ట్యాంకులు 569
జిల్లా జనాభా 41.70 లక్షలు

వివరాలు 2 లో



ఎంతపని చేశావు తల్లీ..
క్షణికావేశానికి ఇద్దరు బిడ్డల బలి
3 లో

ముగిసిన ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్
జాడలేని బదిలీ ఉత్తర్వులు
6 లో



మరణం కాదు.. మరో జన్మ

కళ్లు తెరిస్తే జీవితం..కళ్లు మూస్తే మరణం. మనిషి పుట్టుక, మృత్యువుకు తేడా ఇదేనన్నది జగమెరిగిన సత్యం. మనిషికి మరణం ఉంటుందే తప్ప.. మనిషిలోని అవయవాలకు మరణం ఉండదు. అందుకే అవయవదానం చేసేవారు మరొకరిలో జీవిస్తూ ఉంటారు. మనిషి చనిపోయినా.. మరొకరికి వెలుగునివ్వాలనే ఆలోచన మృత్యుంజయునిగా జీవించేలా చేస్తుంది. అవయవదానంపై ఇటీవల కాలంలో జిల్లాలో ప్రజల్లో బాగా చైతన్యం వస్తోంది. ఐదేళ్లలో 2,800 మంది వరకు ప్రజలు అవయవదానం పత్రాలపై అంగీకారం తెలపడమే ఇందుకు నిదర్శనం. ఆదివారం ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని 'సాక్షి' కథనం..

- అవయవదానంతో మరోజన్మ
- దాతల నుంచి పెరుగుతున్న స్పందన
- ప్రభుత్వం స్పందిస్తే పేదల జీవితాల్లో దీపం
- సీమ మొత్తానికి స్విమ్స్‌లో అవయవదాన కేంద్రం
- నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం

చిత్తూరు (అర్బన్):


అవయవదానం చేయడానికి ఎలాంటి పరిమితులూ ఉండవు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి వందేళ్ల పైబడ్డ వారి శరీరంలోని అవయవాలను కూడా దానం చేయొచ్చు. తిరుపతిలోని స్విమ్స్ వైద్యశాలలో అవయవదాన కేంద్రం ఉంది. రాయలసీమ మొత్తానికి ఇక్కడే ఆ సౌకర్యం ఉంది. అవయవాలు పాడైన వాళ్లు దాతల నుంచి వాటిని తీసుకోవడానికి www.jeevandan.gov.in అనే వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇలా చేసుకున్న వాళ్లకు క్రమ సంఖ్య, ప్రాధాన్యత ఆధారంగా దాతలు ఇచ్చిన అవయవాలను ట్రాన్స్‌ప్లాంటేషన్ పద్ధతి ద్వారా అమరుస్తారు. దీర్ఘకాలికంగా శరీరం చచ్చుబడిపోయి మృత్యు అంచనాల్లో ఉన్న వారు, కారుణ్య మరణాల్లో సైతం అవయవదానం చేయడం వీలుకాదు, సరోగసి ద్వారా పుట్టిన పిల్లలు సైతం అవయవదానం చేయడం సాధ్యపడదు.



ప్రభుత్వం ఇలా చేయాలి...

అవయవదానంపై దేశంలోని 17 రాష్ట్రాల్లో మా సేవల్ని విస్తరించాం. అయితే అవయవదానంలో కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. వ్యక్తి చనిపోతే శరీరంలోని అవయవాలు తీసుకెళ్లడానికి మనమే వాహనం పెట్టుకుని ఆస్పత్రికి తీసుకెళ్లడం, మెడికల్ కాలేజీలకు సెలవుల సమయంలో మృతదేహాన్ని ఇంటి వద్దే ఉంచుకోవడం ఇబ్బందికరమైన విషయాలు. ప్రభుత్వం కనీసం వాహనాన్ని సమకూర్చాలి. అవయవాలను నిరుపేదలకు అమర్చాలి. ఎవరికి అమరుస్తున్నారనేదాన్ని వీడియో తీయాలని చట్టం చెబుతోంది. అలా చేయకపోతే కార్పొరేట్ ఆస్పత్రులు వ్యాపారంగా చేసేస్తాయి. డ్రైవింగ్ లైసెన్సు, ఆధార్ కార్డు, ఓటరు కార్డుకు దరఖాస్తు చేసేటప్పుడు అవయదానం చేస్తారా.. అనే కాలమ్ కూడా ఉంచాలి.

\- గూడూరి సీతామహాలక్ష్మి,
అఖిల భారత అవయవదాత సంఘ అధ్యక్షురాలు



అవగాహన కోసం..


స్విమ్స్ ఆస్పత్రి ఓపీ (నెం.47)లో సిబ్బందిని సంప్రదిస్తే పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ (0877-2286682)లో కూడా సంప్రదించవచ్చు..



దాతలు చేయాల్సింది..

అవయవదానం చేయాలనుకునే దాతలు ముందుగా స్విమ్స్‌లోని ప్రత్యేక కౌంటర్ వద్ద ఓ ఫారాన్ని పూర్తి చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దీనికి కుటుంబ సభ్యుల ఆమోదం తప్పనిసరి. ఇలా రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత దాతకు 'డోనర్ కార్డు'ను అందజేస్తారు. దాత ఎప్పుడైనా చనిపోతే ఆలస్యం చేయకుండా కుటుంబ సభ్యులు డోనర్‌కార్డులోని ఫోన్ నంబరుకు సంప్రదిస్తే వైద్యుల ఆధ్వర్యంలో అవయవాలను తీసుకుని వాటిని అవసరమైన వాళ్లకు అమరుస్తారు.

ప్రపంచ సదస్సుకు మిట్స్ విద్యార్థి



పి.చరణ్‌సాయి

కురబలకోట: మదనపల్లె సమీపంలోని అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల బీటెక్ ఈసీఈ విద్యార్థి పి.చరణ్ సాయికి ఆస్ట్రేలియాలో జరిగే ప్రపంచ సదస్సుకు ఆహ్వానం వచ్చినట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ శనివారం తెలిపారు. ఈనెల 17 నుంచి 21వ తేదీ వరకు ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరగనున్న ఆసియా అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ హార్వర్డు ప్రాజెక్ట్ (హెచ్‌పీఏఐఆర్)సదస్సుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఆసియన్ సెక్యూరిటీ, దౌత్య భద్రతలో దక్షిణ ఆసియా సంబంధాలు–భారతదేశ పాత్ర గురించి చరణ్‌సాయి మాట్లాడుతారని వివరించారు.

క్రెడిట్‌కార్డులో రూ.3 లక్షలు మాయం

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని ఆర్‌అండ్‌బీ శాఖలో పనిచేస్తున్న ఓ అధికారి క్రెడిట్ కార్డులో రూ.3 లక్షలు మాయమయ్యాయి. శనివారం తాను రూ.3 లక్షలకు కొనుగోళ్లు జరిపినట్టు మెసేజ్ రావడంతో పోలీసులను ఆశ్రయించాడు. చిత్తూరు ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో జె.ప్రసాద్‌రెడ్డి డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పనిచేస్తున్నారు. ఈయనకు ఓ కంపెనీకి చెందిన క్రెడిట్ కార్డు ఉంది. ఉదయం 7 గంటల ప్రాంతంలో తన క్రెడిట్ కార్డు నుంచి రూ.3 లక్షలకు కొనుగోళ్లు జరిపినట్లు సెల్‌ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. కార్డు తన వద్దే ఉన్నా మెసేజ్ రావడంతో ఉలిక్కిపడ్డ ప్రసాద్‌రెడ్డి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ ఉమామహేశ్వర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జలమా.. గరళమా

గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వం రక్షిత మంచినీటి పేరున అందించే నీరు నిజంగా పరిశుద్ధంగా ఉందా, లేదా అని పట్టించుకునే వారే కరువయ్యారు. ట్యాంకులను శుభ్రం చేయకపోవడం, నీటి నాణ్యత పరీక్షలు చేపట్టకపోవడంతో కలుషిత నీటినే జనం తాగాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో తరచూ జనం రోగాల బారిన పడుతున్నారు.



పలమనేరు ఎంపీడీఓ కార్యాలయంలో మూలనపడి ఉన్న నీటి నాణ్యత పరీక్షల కిట్లు

పలమనేరు:

జిల్లాలోని చాలా గ్రామాల్లో స్కీమ్‌బోర్ల పైప్‌లైన్లు దెబ్బతినడంతో అపరిశుభ్రమైన నీరే సరఫరా అవుతోంది. గ్రామాల్లోని 80శాతం ట్యాంకులను శుభ్రం చేయడమే లేదు. విధిలేని పరిస్థితుల్లో ఈ నీటినే జనం తాగాల్సి వస్తోంది. ప్రతి నెలా పంచాయతీల పరిధిలో నీటి నాణ్యతా పరీక్షలు చేపట్టాల్సి ఉన్నా, పట్టించుకునే వారేలేరు. నీటి నాణ్యతా పరీక్షలకు ప్రభుత్వం అందజేసిన కిట్లు, కెమికల్స్ తదితరాలు సంబంధిత పంచాయతీ కార్యాలయాల్లోనూ, ఎంపీడీఓ ఆఫీసుల్లోనూ, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీల ఇళ్లవద్ద వృథాగా పడి ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

దెబ్బతిన్న మంచినీటి పైపులైన్లు..

జిల్లాలోని పంచాయతీలకు ప్రధానంగా ప్రభుత్వ స్కీమ్ బోర్ల నుంచే మంచినీరు అందుతోంది. 30 శాతం మంది ప్రత్యామ్నాయాలు లేదా వ్యవసాయ బోర్ల నుంచి వినియోగిస్తున్నారు. మిగిలిన చోట్ల టైఅప్, ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా మంచి నీరందుతోంది. 40 గ్రామాల్లో స్కీమ్ బోర్లకు ఏర్పాటు చేసిన పైప్‌లైన్లు దెబ్బతిన్నాయి. ఫలితంగా నీరు నిల్వ ఉండి కలుషితానికి గురై జనాన్ని ఇబ్బందులకు గురిచేస్తోంది. మరమ్మతులకు స్థానిక సంస్థలకు నిధుల లేమి ఇబ్బందిగా మారింది. వర్షాకాలం కావడంతో సమస్య జఠిలమయ్యే అవకాశముంది.

ఇదిగో సాక్ష్యం..

పలమనేరు మండలంలో పది పంచాయతీలు, 79 హ్యాబిటేషన్లలో 125 రక్షిత మంచినీటి పథకాలున్నాయి. ప్రస్తుతం 50 బోర్లలో మాత్రం నీరందుతోంది. ఇందులో 31 చోట్ల ట్యాంకుల నుంచి మంచినీటిని కొళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు. వీటిల్లో 19 చోట్ల పైపులైన్లు దెబ్బతిన్నాయి. ఫలితంగా ఈ గ్రామాల్లో కలుషితమైన నీటిని జనం తాగాల్సి వస్తోంది. మండలంలోని దుగ్గినవారిపల్లిలో గత కొన్నాళ్ల నుంచి కొళాయిల్లో అపరిశుభ్రమైన నీరే వస్తోంది. ట్యాంకును శుభ్రం చేయక, పలు చోట్ల పైపులైన్లు పగిలి ఈ సమస్య నెలకొందని గ్రామస్తులు తెలిపారు.

నీటి నాణ్యతా పరీక్షలు ఎక్కడ?

జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో నీటి నాణ్యత పరీక్షలు చేపట్టాల్సి ఉంది. దీనిపై అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహించాలి. ఇందుకు సంబంధించి కిట్లు, అవసరమైన రసాయనాలను పంపిణీ చేశారు. ఫలితం కనిపించలేదు. రక్షిత మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేపట్టాలి. పట్టించుకున్న పాపానపోలేదు. ప్రతినెలా ఈ పరీక్షలు నిర్వహించి నివేదికలను ఉన్నతాధికారులకు పంపాల్సి ఉంది. రెండేళ్లుగా పరీక్షలు కొండెక్కాయి. శిక్షణ పొందిన వారికి ప్రభుత్వం అందజేసిన కిట్లు కార్యాలయాలు, ఇళ్లకే పరిమితమయ్యాయి. అధికారులు మాత్రం పనులు సక్రమంగానే సాగుతున్నాయని చెబుతున్నారు.

స్వజలధారతోనూ ప్రయోజనం అంతంతే...

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు పరిశుద్ధమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధుల ద్వారా రూ.3.47 కోట్లను ఖర్చు చేశారు. అయినప్పటికీ జిల్లాలోని 30శాతం మందికి ఇప్పటికీ పరిశుద్ధ జలాలు అందడం లేదని ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సర్వేలో తేలింది.

పరీక్షలూ లేవు, ఫలితాలూ లేవు...



నీటి నాణ్యత పరీక్షలు సక్రమంగా జరగడం లేదు. ఈ మధ్య ఓ చిన్న సీసానిచ్చి నీటిని పట్టుకురమ్మని చెప్పారు. అంతేగాని, ఇందుకోసం శిక్షణ పొందిన టీమ్ గ్రామాల్లోకొచ్చి నీటి పరీక్షలు చేసిన దాఖలాలు లేవు. ట్యాంకులో మాత్రం అప్పుడప్పుడూ క్లోరిన్ వేస్తున్నాం.

\- విజయ్, సర్పంచ్, సముద్రపల్లి,
పలమనేరు మండలం

సమస్య వస్తేగానీ స్పందన ఉండదు...



నీటి కలుషితంతో టైఫాయిడ్, కలరా, అతిసారం, కామెర్లు తదితర వ్యాధులు వస్తాయి. గతంలో కొలమాసనపల్లిలో 50 మంది ఆస్పత్రిపాలైంది ఇలాంటి సమస్యతోనే. గ్రామాల్లోకి 104 వాహనం వెళ్లినపుడు నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలు చేపట్టాలి. ఇవన్నీ జరిగితే కదా!

\- డాక్టర్ మల్లికార్జున రెడ్డి,
మండల వైద్యాధికారి, పలమనేరు

ఎంత పనిచేశావు తల్లీ


చికిత్స పొందుతున్న ఈశ్వరమ్మ


మృతిచెందిన వర్షిణి


మృతిచెందిన వైష్ణవి

వారిది అన్యోన్యమైన దాంపత్యం. ఇద్దరు బిడ్డలు. వారిని అపురూపంగా చూసుకుంటున్నారు. వ్యవసాయంలో వచ్చే అరకొర సంపాదనతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో బిడ్డలకు కొత్త దుస్తులు కొనివ్వాలన్న విషయంలో నెలకొన్న చిన్న వివాదం ఆ ఇంటిని చిన్నాభిన్నం చేసింది. క్షణికావేశంలో ఆ ఇల్లాలు తీసుకున్న నిర్ణయం ఇద్దరు చిన్నారులను బలి తీసుకుంది. ఆమె కూడా కొన ఊపిరితో ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతోంది. హృదయ విదారకమైన ఈ సంఘటన సదుం మండలంలో శనివారం చోటుచేసుకుంది.

- అత్తా, కోడలు మధ్య వివాదం
- ఇద్దరు బిడ్డలకు విషమిచ్చి తానూ ఆత్మహత్యాయత్నం
- ఆస్పత్రిలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న తల్లి
- క్షణికావేశానికి గురైన కోడలు
- మృతిచెందిన చిన్నారులు
- గ్రామంలో విషాదఛాయలు


పిల్లలను చూసి రోదిస్తున్న నాగేంద్ర

సదుం: కొత్త బట్టలు కొనుగోలు విషయంలో ఏర్పడిన వివాదంతో బిడ్డలకు విషమిచ్చిన తల్లి తాను తినింది. ఎస్‌ఐ నాగరాజు కథనం మేరకు... స దుం మండలం కురవపల్లెకు చెందిన రైతు నాగేంద్రకు ఈశ్వరమ్మతో (22) వివాహం జరిగింది. వైష్ణవి (5), వర్షిణి (1) కుమార్తెలు ఉన్నారు. వైష్ణవి ఒకటో తరగతి చదువుతోంది. వర్షిణి అంగన్‌వాడీ పాఠశాలకు వెళుతోంది. వీరికి కొత్త దుస్తులు తీసివ్వాలని ఈశ్వరమ్మ అత్త వీరమ్మను శుక్రవారం కోరింది. చిన్నమ్మాయి వర్షిణికి దుస్తులు కొనిచ్చింది. మరోసారి వైష్ణవికి కొనిస్తానని వీరమ్మ పేర్కొంది. దీంతో వారి మధ్య వాగ్వా దం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఈశ్వరమ్మ మనస్తాపం చెందింది. కుటుంబ సభ్యులు శనివారం పనులు చేసేందుకు వ్యవసాయ పొలానికి వెళ్లిన తర్వాత ఇద్దరు బిడ్డలకు విషపు గులికలు తినిపించిన ఈశ్వరమ్మ తానూ తీసుకుంది. ఉదయం 10 గంటల ప్రాంతంలో వీరమ్మ పొలం నుంచి ఇంటికి వచ్చింది. ఇంట్లో అపస్మారక స్థితిలో ఉన్న కోడలు, మనువరాళ్లను గమనించింది. స్థానికుల సాయంతో సదుం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చింది. మార్గమధ్యంలోనే వర్షిణి మృతి చెందగా, వైద్యశాలలో వైష్ణవి మృతిచెందింది.

అమ్మాయిని ఎరచూపి..

- వ్యాపారి వద్ద రూ.70 వేల నగదు దోపిడీ
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

మదనపల్లె క్రైం : అమ్మాయిని ఎరచూపి వ్యాపారి వద్ద రూ.70 వేల నగదును దొంగలు దోపిడీ చేశారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి మదనపల్లెలో చోటు చేసుకుంది. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం పట్టణం బీడీల కాలనీకి చెందిన బియ్యం వ్యాపారి కొండా బుడ్డారెడ్డి(52)కి 10 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. సీజన్‌లో పంటలు పండిస్తూ చుట్టుపక్కల రైతుల నుంచి వరిధాన్యం సేకరించి మిల్లుల్లో ఆడించి కర్ణాటకలో విక్రయిస్తున్నాడు. అతను గురువారం 130 బస్తాల బియ్యాన్ని కర్ణాటకలోని కోలారు జిల్లా బంగారుపేటకు తీసుకెళ్లి అక్కడ ఓ హోల్ సేల్ వ్యాపారికి రూ.71 వేలకు విక్రయించాడు. నగదుకు బిల్లులు తీసుకుని తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. మదనపల్లె ఆర్టీసీ బస్టాండులో బస్సు దిగి టీ తాగేందుకు ఆవరణలోని టీస్టాల్‌కు వెళ్లాడు. అక్కడ టీ తాగుతుండగా ఇద్దరు యువకులు వచ్చి పరిచయం చేస్తుకున్నారు. తమది కూడా వైఎస్సార్ కడప జిల్లా అని నమ్మించి ఇక్కడకి సమీపంలోని సీటీఎం రోడ్డులో తమ ఇల్లు ఉందని చెప్పారు. ఇంటికి ఆనుకునే అన్ని సౌకర్యాలున్న ఇల్లు ఉందని, అమ్మాయితో ఒకరాత్రి గడిపేందుకు రూ.1000 ఇస్తేచాలని తెలిపారు. వారి మాటలను బుడ్డారెడ్డి నమ్మాడు. ముగ్గురూ ఆటోలో సీటీఎం రోడ్డువైపు వెళ్లారు. దేవతానగర్ రాజరాజేశ్వరి గుడి వద్ద ఆటో నిలపడంతో ముగ్గురూ దిగి సమీపంలోని చెట్లపొదలలోకి వెళ్లారు. ఇద్దరు యువకులు బుడ్డారెడ్డిపై దాడిచేసి చావబాదారు. నోట్లో గుడ్డలు కుక్కి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తనను చంపొద్దని అతను వేడుకోవడంతో అతని వద్ద ఉన్న రూ.70 వేలు దోచుకుని పారిపోయారు. అర్ధరాత్రిలో బుడ్డారెడ్డి నడుచుకుంటూ తిరిగి బస్టాండుకు చేరుకున్నాడు. జరిగిన విషయాన్ని టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటన తమ పరిధిలోకి రాదని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు చెప్పడంతో ఆయన తిరిగి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ సునీల్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రూ. 7 లక్షలు పోయే.. బహుమతి రాకపాయే!

- రూ.44.70 లక్షల బహుమతి వచ్చినట్లు లేఖ
- రూ.7.13 లక్షల మోసం
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

బి.కొత్తకోట : మోసానికి ఆకాశమే హద్దుగా మారింది. రూ.44.70 లక్షల బహుమతి వచ్చిందని వచ్చిన సమాచారాన్ని నమ్మిన అమాయకులు ట్యాక్స్ రూపేణా రూ.7.13 లక్షలు చెల్లించారు. చివరకు తాము మోసపోయామని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన శనివారం బి.కొత్తకోటలో వెలుగుచూసింది. బాధితుల కథనం మేరకు వివరాలు...

బి.కొత్తకోట నందిశెట్టివీధికి చెందిన కే.సరస్వతి, బి.హరిశ్చంద్రప్రసాద్ అక్కాతమ్ముళ్లు. సరస్వతి రెండేళ్ల క్రితం ఉపాధి కోసం కువైట్‌కు వెళ్లగా హరి స్థానికంగా క్షౌరవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సరస్వతి కువైట్‌లో వివా సిమ్ కార్డు తీసుకొని వాడుకొంటోంది. మార్చి 28న సరస్వతికి వివా కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగి పేరుతో ఫోన్ చేసి మీరు వినియోగిస్తున్న నంబర్‌కు రూ.44.70 లక్షల నగదు, 10 తులాల బంగారు, ఐఫోన్ బహుమతి వచ్చిందంటూ చెప్పాడు. ఈ విషయాన్ని ఆమె బి.కొత్తకోటలో ఉన్న తమ్ముడికి ఫోన్‌లో చెప్పింది. ఇలాంటి వాటిని నమ్మవద్దంటూ హరి తల్లి, అక్కకు చెప్పాడు. సరస్వతి బహుమతి నిజమేనని నమ్మి కువైట్ నుంచే రూ.80 వేలను వారు చెప్పిన ఖాతాకు జమచేసింది. తర్వాత హరి కూడా వరుసగా రూ.35 వేలు, రూ.45,150, రూ.45,200, రూ.45 వేలు, రూ.50 వేల చొప్పున నాలుగుసార్లు, రూ.20 వేలు, రూ.52 వేలు, రూ.30 వేలు, రూ.10 వేలు, రూ.25 వేలు చొప్పున ఐదుసార్లు మొత్తం రూ.7.13 లక్షలను బి.కొత్తకోట బ్యాంకుల నుంచి ఖాతాలకు జమచేశాడు. నగదు జమచేసి నెల గడిచినా బహుమతి సొమ్ము అందకపోవడంతో ఉద్యోగిగా చెప్పుకొన్న ఇద్దరు వ్యక్తులతో హరి ఫోన్ చేసి ప్రశ్నించాడు. వారు ఇంకో రూ.1.75 లక్షలను మీ బ్యాంకు ఖాతాలో జమచేస్తే బహుమతి పంపిస్తామని చెప్పడంతో అనుమానం వచ్చింది. తాను డిపాజిట్ చేసిన నగదుకు సంబందించిన బ్యాంకు ఖాతాలు కువైట్‌కు చెందినవా కాదా అని స్థానిక ఓ బ్యాంకు అధికారి ద్వారా తెలుసుకున్నాడు. ఆ ఖాతాలు గోరక్‌పూర్ బ్యాంకుకు చెందినవిగా గుర్తించారు. దీంతో మోసపోయినట్టు తెలుసుకుని స్థానిక ఎస్‌ఐ మల్లికార్జునను ఆశ్రయించాడు. కువైట్ టెలికం రెగ్యులేటరీ అథారిటీ పేరిట సరస్వతికి అందిన లేఖలు, నగదును జమచేసిన స్లిప్పులు అందజేశాడు. వీటిని పరిశీలించిన ఎస్‌ఐ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.


బాధితులకు అందిన లేఖలు

బైక్‌ను ఢీకొన్న లారీ

- కొడుకు మృతి, తండ్రికి తీవ్రగాయాలు
- పరిస్థితి విషమం


మృతి చెందిన బాలకృష్ణ

బంగారుపాళెం : మండలంలోని మొగిలి ఘాట్ వద్ద చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపై శనివారం బైక్‌ను లారీఢీకొనడంతో కొడుకు మృతి చెందాడు. తండ్రి తీవ్రంగా గాయపడ్డారు. ఎస్‌ఐ నెట్టి కంఠయ్య కథనం మేరకు.. మండలంలోని కీమమంద గ్రామానికి చెందిన కొండయ్య(40), అతని కుమారుడు బాలకృష్ణ (22) ద్విచక్ర వాహనంపై పుంగనూరు వెళ్లారు. తిరిగి వస్తుండగా మొగిలి ఘాట్ వద్ద చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపై బెంగళూరు నుంచి చెన్నై వెళుతున్న లారీ బైక్‌ను ఢీకొంది. అనంతరం ముందు వెళుతున్న ఓ కారు, బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో కొండయ్య, బాలకృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు 108లో పలమనేరు ఏరియా ఆస్పత్రి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వేలూరు సీఎంసీకి తీసుకెళ్లారు. అక్కడ బాలకృష్ణ మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని పలమనేరు డీఎస్పీ శంకర్, సీఐలు సురేంద్రరెడ్డి, శ్రీకాంత్ పరిశీలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృత దేహాన్ని పోలీసులు పలమనేరు ఆస్పత్రికి తరలించారు.

రోడ్డుప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

నాగలాపురం : మండలంలోని చెన్నై–కడప జాతీయ రహదారిలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. అచ్చమనాయుడుకండ్రిగ సమీపంలోని రేణుకమ్మ నగర్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు నలుపు రంగు చొక్కా, గోధుమ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుని వయస్సు 35 – 40 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. నాగలాపురం ఎస్‌ఐ మునిస్వామి, సిబ్బంది ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని సత్యవేడు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేసున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

వరకట్న వేధింపులకు అబల బలి


మృతిచెందిన నిర్మల

శ్రీకాళహస్తి రూరల్ : వరకట్న వేధింపులకు ఓ అబల బలైన సంఘటన శ్రీకాళహస్తి మండలంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. డీఎస్పీ వెంకటకిశోర్ కథనం మేరకు.. బొక్కసంపాళెంలోని జయరామయ్య, సుందరమ్మ కుమారుడు చిరంజీవికి అదే మండలానికి చెందిన నారాయణపురానికి చెందిన శ్రీనివాసులురెడ్డి, రాణెమ్మ దంపతుల కుమార్తె నిర్మల (25)ను మూడేళ్ల కిందట ఇచ్చి వివాహం చేశారు. వీరి సంసారం కొద్ది రోజులు సజావుగా సాగింది. వీరికి ఒక కొడుకు (1) ఉన్నాడు. కొద్దిరోజుల నుంచి అదనపు కట్నం తీసుకురావాలని భర్త, అత్తామామ వేధింపులకు పాల్పడ్డారు. దీంతో ఆమె పలుమార్లు పుట్టింటికి వెళ్లింది. పెద్దలు పంచాయితీ చేసి అత్తగారింటికి పంపించారు. రెండు నెలల క్రితం తీవ్రంగా కొట్టి తాళ్లతో కట్టేశారు. ఈ విషయాన్ని నిర్మల తన తల్లిదండ్రులకు తెలిపింది. కొడుకును చూసుకుంటూ సర్దుకుపోవాలని సూచించారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి వేధింపులు తీవ్రం కావడంతో ఆత్మహత్యకు పాల్పడింది.


మా బిడ్డను భర్త, అత్తామామ చంపేశారు

తమ బిడ్డను వర కట్నం కోసం భర్త, అత్తామామ కొట్టి చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని మృతురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శరీరంపై గాయాలు ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు తహసీల్దార్ ఆధ్వర్యంలో శవపంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని శ్రీకాళహస్తి పట్టణంలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదికలో హత్యా..? లేక ఆత్మహత్యా అనే విషయం తేలుతుందని డీఎస్పీ చెప్పారు. దాన్ని బట్టి కేసు దర్యాప్తుచేస్తామని వివరించారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.



మిథునం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

మైనారిటీలకు వరం 'మౌలానా ఆజాద్ జాతీయ ఉపకార వేతనం'

- ఇంటర్ చదివే విద్యార్థులకు రూ.12వేలు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- సెప్టెంబర్ 30 ఆఖరు

మదనపల్లె సిటీ: ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మైనారిటీ కులాల బాలికలకు ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అల్ప సంఖ్యాక ప్రజా వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'మౌలానా అజాద్ జాతీయ ఉపకారవేతనం' పథకం అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం కింద అధికారులు అర్హులైన మైనారిటీ విద్యార్థినుల నుంచి 2017–18 విద్యా సంవత్సరానికి ఈ నెల 6 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు ఇంటర్ అభ్యసించేందుకు 12 వేల రూపాయలు ఉపకార వేతనంగా అందించనున్నారు.

ఉపకార వేతనాలకు అర్హతలివీ..

- మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్, సిఖ్, బుద్దిస్ట్, పార్సీ, జైన్) వర్గాల బాలికలు అర్హులు.
- 2016–17 విద్యా సంవత్సరంలో 10వ తరగతి (స్టేట్/సీబీఎస్‌ఈ) ఫలితాల్లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి.
- ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కేంద్ర/రాష్ట్ర/ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూల్/కళాశాల విద్యా సంస్థలో పేరు నమోదై ఉండాలి.
- www.moef.nic.in అనే వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు పొందుపరిచి, అనంతరం ప్రింట్ తీసి ఆ దరఖాస్తుతో పాటు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా జతపరచి పోస్ట్ ద్వారా కార్యాలయానికి పంపించాలి.

ఉపకార వేతనం ఇలా..

ఎంపికైన మైనారిటీ విద్యార్థినులకు ఇంటర్ చదివేందుకు రూ.12 వేలు రెండు విడతలుగా బ్యాంక్ ఖాతాలో జమచేస్తారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో అడ్మిషన్ పొందినట్టు ధ్రువీకరించుకున్నాక రూ.6వేలు, ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత సాధించాక మరో రూ.6వేలు అందిస్తారు. మరిన్ని వివరాలకు ధ్రువపత్రాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించండి.

దరఖాస్తుతో పాటు జతపరచాల్సినవి..

- సంబంధిత అధికారి జారీ చేసిన కులధ్రువీకరణ పత్రం
- విద్యార్థిని తండ్రి, సంరక్షకుని ఆదాయ ధ్రువీకరణ పత్రం
- టెన్త్ మార్కుల జాబితా నకలు, దీనిపై విద్యార్థిని ప్రస్తుతం చదువుతున్న కళాశాల/స్కూల్/సంస్థ ప్రిన్సిపాల్ అటస్టేషన్ తప్పనిసరి.
- దరఖాస్తులో సంబంధిత ఫారంలో విద్యార్థిని తెలిపిన వివరాలను ధ్రువీకరిస్తూ ప్రిన్సిపాల్ సంతకం.
- విద్యా సంస్థలో నమోదైనట్టు ఇచ్చే రసీదు.
- దరఖాస్తులో అతికించిన ఫొటోపై ఆ విద్యా సంస్థ ప్రిన్సిపాల్ అటస్టేషన్ ఉండాలి.
- ఆధార్‌కార్డు, జాతీయ బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్సు కాపీలు.
- అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు హిందీ/ఇంగ్లిషు భాషల్లో మాత్రమే ఉండాలి.

ఆన్‌లైన్‌లో ఇలా..

- అర్హత గల మైనారిటీ విద్యార్థినులు www.moef.nic.in వెబ్‌సైట్‌లో సెప్టెంబర్ 30లోపు దరఖాస్తు పూరించాలి. దరఖాస్తు ప్రింట్ తీసిన అనంతరం పైన తెలిపిన ధ్రువపత్రాలు జతపరిచి వెబ్‌సైట్‌లో పేర్కొన్న ఫౌండేషన్ కార్యాలయానికి పోస్టు ద్వారా పంపించాలి.
- సెప్టెంబర్ 30లోపు పోస్ట్ ద్వారా దరఖాస్తులు ఫౌండేషన్ కార్యాలయానికి వెళ్లేలా అభ్యర్థులు జాగ్రత్త వహించాలి.

ఆన్‌లైన్‌లో జనరల్ పాసులు

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీయూ స్టేడియంలో ఈనెల 15 తేదీ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లాలోని సాధారణ ప్రజలు పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నామని కలెక్టర్ ప్రద్యుమ్న శనివారం రాత్రి విలేకరులకు తెలిపారు. ఇందుకోసం ఆన్‌లైన్ ద్వారా జనరల్ పాసులు సమంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పరిమిత సంఖ్యలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనే అవకాశం ఇస్తున్నామన్నారు. ఆదివారం ఉదయం 10 తరువాత www. deochittoor.org వెబ్‌సైట్ ఓపెన్ చేసి పాసు కావాలనుకున్నవారు. తమ పేరు, తండ్రిపేరు, వృత్తి, మొబైల్ నంబర్, ఆధార్‌నెంబర్, చిరుమానా తదితర వివరాలను పూరించి సేవ్ బటన్ నొక్కితే వారికి ఒక ఐడీ నెంబర్ వస్తుందన్నారు. ఆ నెంబర్‌ను దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో సేవ్ చేసుకోవాలని వారి మొబైల్‌కు కూడా ఐడీ పంపడం జరుగుతుందన్నారు. ఐడీ నంబర్‌ను పెట్టుకుని తిరుపతి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య సబ్‌కలెక్టర్‌ను సంప్రదించి పాస్ తీసుకోవాలన్నారు. స్టేడియంలో కూర్చోవడానికి స్థలం తక్కువగా ఉన్నా సాధారణ ప్రజలకు కూడా వేడుకలు చూసే అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారిలో ముందు ప్రాధాన్యత క్రమాన్ని బట్టి పరిమిత సంఖ్యలో పాసులు జారీ చేస్తామన్నారు.

ఈడిగ విద్యార్థుల ఉపకార వేతనాలకు దరఖాస్తులు

తిరుపతి ఎడ్యుకేషన్ : 2017–18విద్యా సంవత్సరానికి సంబంధించి ఉభయ రాష్ట్రాల్లోని ఈడిగ(గౌడ, శ్రీశయన, యాత) కులాలకు చెందిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయనున్నట్లు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు రాయలసీమ జిల్లాల ఇన్‌చార్జ్ జి.భోళాశంకర్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈవి.నారాయణ ఉపకార వేతనాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి, ఆపై తరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్లో ఈ నెల 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 94414 07439, 98667 06669లలో సంప్రదించాలని కోరారు.

నేడు ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ సమావేశం

తిరుపతి కల్చరల్: బాలాజీ కాలనీలోని అబేండ్కర్ భవన్‌లో ఆదివారం సాయంత్రం మూడు గంటలకు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుబ్రమణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలిండియా నేషనల్ కౌన్సిల్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జె.ప్రభాకర్, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యురాలు కమలమ్మ హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

15న స్విమ్స్ ఓపీ, ఓటీలకు సెలవు

తిరుపతి గాంధీరోడ్డు : శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)కు భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా (15వ తేదీ) ఓపీ, ఓటీలకు సెలవు ప్రకటించినట్టు స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్విమ్స్‌లో అత్యవసర సేవలు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు.

తిరుపతి బులియన్

బంగారం

24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 30,170
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,783

వెండి

హోల్‌సేల్ ధర (కిలో)	₹ 40,200
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 42.40

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్ట్	స్కిన్‌లెస్
74	84	120	134

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై	
కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బిహార్ సరిహద్దు ప్రాంతాలు, తూర్పు ఉత్తరప్రదేశ్ పర్వత ప్రాంతాలు, అస్సాం, మేఘాలయాలల్లో తీవ్రస్థాయిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. జార్ఖండ్, మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, కొంకణ్ గోవాలల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి.

చిత్తూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.9	27.7
కోల్‌కతా	30.0	27.4
బెంగళూరు	27.6	20.5
ముంబై	31.7	25.1
చెన్నై	35.4	23.9

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.3/26.5	వరంగల్	32.1/25.5
చిత్తూరు	35.2/25.0	అనంతపురం	32.1/23.6
తిరుపతి	35.2/25.0	మహబూబ్‌నగర్	32.1/23.5
గుంటూరు	34.4/26.2	మెదక్	32.0/21.6
ఆదిలాబాద్	33.8/21.5	హైదరాబాద్	31.2/22.1
నల్లగొండ	33.5/25.6	రంగారెడ్డి	31.2/22.1
ఒంగోలు	33.3/26.1	కరీంనగర్	30.6/23.4
విశాఖపట్నం	33.2/26.6	కర్నూలు	30.4/24.5
శ్రీకాకుళం	33.0/26.8	నిజామాబాద్	30.4/24.5
విజయనగరం	33.0/26.8	ఏలూరు	30.0/27.6
విజయవాడ	32.4/25.9	రాజమండ్రి	30.0/27.6
కడప	32.3/25.5	తాడేపల్లిగూడెం	30.0/27.6
ఖమ్మం	32.2/22.0	కాకినాడ	29.3/27.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ




మూవీస్ నౌ

ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్పెక్ట్రే



హెచ్‌బీవో

ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్-3
రా.11.22 ఆర్గో




స్టార్ మూవీస్

ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2



మా మూవీస్

ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు




జీ సినిమా

ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్



సైనికులగ్రామం.. కుప్పిగానిపల్లె



- దేశసేవతో పాటు గ్రామాభివృద్ధి
- ఆదర్శంగా నిలుస్తున్న కుప్పిగానిపల్లె వాసులు

SUNDAY SPECIAL

కుప్పిగానిపల్లె.. ఈ పేరు వింటేనే అది సైనికుల గ్రామం అని స్థానికులు చెబుతారు. దేశసేవతో పాటు అభివృద్ధిలోనూ ఈ గ్రామం ముందంజలో ఉంది. ఇక్కడి నుంచి దాదాపు 220 మంది వరకు సైన్యంలో ఉన్నారంటే.. వీరిలో దేశభక్తి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.



కుప్పిగానిపల్లె గ్రామం

గుడిపాల: మండల పరిధిలోని కుప్పిగాని పల్లె సైనికులను నిలయంగా మారింది. ఇక్కడ జనాభా 550 మంది కాగా.. దాదాపు 220 మంది సైనికులుగా దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్నారు. బ్రిటీష్‌పాలనా కాలంలో కుప్పిగానిపల్లెలో 50 కేవలం మందే నివాసం ఉండేవారు. అందులో ఎక్కువమంది గాజులు అమ్ముకొని జీవనం సాగించేవారు. పురుషులు వ్యవసాయ కూలీలుగా పని చేస్తూనే బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో గాజులు కొనుగోలు చేసి చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి అమ్ముకొనేవారు. బ్రిటీష్‌వారిని దేశంనుంచి తరిమికొట్టేందుకు సుభాష్ చంద్రబోష్ స్థాపించిన ఆజాద్‌హిందుఫౌజ్ అప్పుడే బలపడుతోంది. గ్రామానికి చెందిన గోవింద నాయుడు గాజులు కొనుగోలు చేసేందుకు బెంగళూరుకు వెళ్లి ఆజా ద్‌హిందూఫౌజ్‌లో చేరారు. అదే గ్రామానికి చెందిన గోవిందనాయుడు స్నేహితుడు రామయ్యశెట్టి భారతసైన్యంలో చేరి సేవలు అందించారు. ఆయనతో పాటే మరో ఏడుగురు యువకులు ఆర్మీలో చేరారు. తర్వాత కాలంలో రామయ్యశెట్టి తన ముగ్గురు కొడుకులను సైన్యంలో చేర్పించారు. మిగిలిన గ్రామస్తులూ అదేబాటలో నడిచారు. అలా ప్రస్తుతం 220 మంది సైన్యంలో చేరి దేశానికి సేవలు అందిస్తున్నారు. గ్రామంలో ప్రతి కుటుంబం నుంచి కనీసం ఇద్దరు సైన్యంలో ఉన్నారు. వీరు వెళ్లడమే కాదు చుట్టుపక్కల గ్రామాల యువకులను ప్రోత్సహించారు. ఇలా మండలంలో సుమారు 3వేల మందికి పైగా సైన్యంలో ఉన్నారు.

గ్రామాభివృద్ధిలోనూ అంతే..

వీరు కేవలం ప్రభుత్వంపై ఆధారపడకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తారు. గ్రామం సమీపంలో ఉన్న కంద గిరికొండలో సుమారు రూ.20 లక్షలు వెచ్చించి సుబ్రమణ్యస్వామి ఆలయాన్ని నిర్మించడంతో పాటు మరికొంతమంది దాతల సహాయంతో కల్యాణమండపాన్ని కూడా నిర్మించారు. ఏటా మేలో లక్షలు వెచ్చించి గంగమ్మ జాతరను నిర్వహిస్తారు. దాదాపు అందరు ఆర్మీ ఉద్యోగులు జాతరకు కలుసుకుంటారు.

దేశసేవకోసమే

దేశానికి సేవ చేయాలనే ఉద్దేశంతోనే సైన్యంలో చేరా. 1979లో సిపాయిగా సైన్యంలో చేరి శ్రీలంక ఐపీకేఎఫ్‌ల్లో, జమ్ముకాశ్మీర్ యుద్ధాల్లో పాల్గొన్నా. ఎన్నో గాయాలయ్యాయి.

– సురేష్‌కుమార్(మాజీ సైనికుడు)

గ్రామాభివృద్ధిలోనూ..

1984లో సైన్యంలో చేరి కాశ్మీర్, చైనా సరిహద్దులో జరిగిన పోరాటాల్లో పాల్గొన్నాను. దేశసేవకే కాకుండా గ్రామాభివృద్ధిలో పాల్గొంటున్నాం. సొంతనిధులతో పాటు ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నాం.

–వెంకటేశులు(మాజీ సైనికుడు)

ఆడికృత్తికకు అదనపు బస్సులు

చిత్తూరు రూరల్: ఆడికృత్తికను పురస్కరించుకుని ఆదివారం నుంచి బుధవారం వరకు నాలుగు రోజుల పాటు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ రెండో డిపో మేనేజర్ డి.శంకరరావు తెలిపారు. ఈ మేరకు 40 బస్సులు భక్తులకు అందుబాటులో ఉంటాయని, 50 మందికి పైగా ఒకేసారి తిరుత్తణికి వెళ్లే భక్తులు సమాచారమిస్తే వారి గ్రామాల వద్దకే బస్సులను పంపే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా తిరుగు ప్రయాణం చేసే భక్తుల కోసం తిరుత్తణిలో ఆర్టీసీ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులకు సులభతరమైన సౌకర్యాలను అందించడం కోసమే ఈ ఏర్పాట్లను చేసినట్లు డీఎం తెలిపారు. ప్రత్యేక బస్సులు కావాల్సిన భక్తులు అల్తాఫ్ బాషా (7382878629), బ్రహ్మం (9492616561), రవీంద్ర (738287613), రఘు (7382875521) నంబర్లల్లో సంప్రదించాలని కోరారు. భరణి, ఆడికృత్తిక రోజుల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా నిరంతరాయంగా బస్సులు నడుపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అల్తాఫ్ బాషా, యూనియన్ నాయకులు జేవీ.భాస్కర్, మణి తదితరులు పాల్గొన్నారు.

దంతవైద్య శిబిరానికి స్పందన

చిత్తూరు ఎడ్యుకేషన్: నగరంలోని కొంగారెడ్డిపల్లెలో ఉన్న ఏపీఎస్ డబ్ల్యూఆర్ వసతి గృహంలో పార్థ డెంటల్ హాస్పిటల్ వైద్యులు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య మాట్లాడుతూ విద్యార్థులు దంత సమస్యలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అసిస్టెంట్ రోజా, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ మేఘశ్యామ్ పాల్గొన్నారు.



విద్యార్థికి దంత పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ దివ్య

రైలు ఎక్కుతూ కిందపడి ఒకరికి తీవ్రగాయాలు

గుడిపాల: రైలు ఎక్కుతూ ప్రమాదవశాత్తూ కిందపడి ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. తమిళనాడు రాష్ట్రానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తి శనివారం సాయంత్రం కాట్పాడి–తిరుపతి ప్యాసింజర్‌ను 197రామాపురం రైల్వేస్టేషన్‌లో ఎక్కాడు. రైలు కదిలేటప్పుడు పరిగెడుతూ ఎక్కడంతో అదుపుతప్పి కింద పడ్డాడు. తీవ్రంగా గాయాలపాలయ్యాడు. బాధితుడు మద్యంమత్తులో ఉన్నాడని స్థానికులు పేర్కొంటున్నారు. అతడు అపస్మారక స్థితిలో ఉండడంతో వివరాలు తెలియరాలేదు. 108 సిబ్బంది చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మనగుడి కంకణాల పంపిణీ

చిత్తూరు రూరల్: తిరుమల తిరుపతి దేవస్థానం జిల్లా ధార్మిక మండలి సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం మనగుడి కంకణాలను పంపిణీ చేశారు. మనగుడి కార్యక్రమంలో భాగంగా కంకణాలను 66 మండలాలలోనూ మూడు రోజుల పాటు పంపిణీ చేస్తామని మండలి సభ్యులు రవి నాయుడు, పార్థసారథి నాయుడు, రవిబాబు తదితరులు తెలిపారు.



అటెన్షన్ ప్లీజ్

ఆదమరిస్తే అంతే..



ప్రమాదకర మలుపు వద్ద ఉన్న భారీ గుంత

గుడిపాల: అసలే చెన్నై–బెంగళూరు జాతీయ రహదారి. రోజూ వేలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఈ రహదారిలో మలుపు ఓవైపు ఉంటే రోడ్డుకు కింది భాగంలో మాత్రం పది అడుగుల మేర పల్లం ఉంది. దీంతో మలుపు వద్ద వాహనాలు అదుపుతప్పితే మత్యువాత పడాల్సిందే. ఈ మలుపు మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఉంది. అధికారులు స్పందించి మలుపు వద్ద సూచికబోర్డులు గానీ, స్పీడ్ బ్రేకర్లను కానీ ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

చినుకుపడితే అంధకారమే

- బ్రేక్‌డౌన్ సమస్యతో గ్రామీణుల అవస్థలు
- శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు గుడిపాలలో విద్యుత్ సరఫరా బంద్

గుడిపాల: మండలంలోని పలు గ్రామాల్లో చినుకుపడితే చాలు బ్రేక్‌డౌన్ సమస్యతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోతోంది. దీంతో గ్రామాల్లో అంధకారం నెలకొంటోంది. విద్యుత్ లైన్లు పునరుద్ధరించకపోవడంతోనే బ్రేక్‌డౌన్ సమస్య తలెత్తుతోందని కొందరు అధికారులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే విద్యుత్ సిబ్బంది పట్టణ ప్రాంతాల్లో నివాసముండడంతో గాలివాన వల్ల సమస్య ఏర్పడితే పరిష్కరించేవారు కరువౌతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో బ్రేక్‌డౌన్ ఏర్పడితే మళ్లీ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు 10 నుంచి 15 గంటల సమయం పడుతుండడం వల్ల చీకట్లో మగ్గాల్సి వస్తుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు మండల వ్యాప్తంగా బ్రేక్‌డౌన్ సమస్య అంటూ విద్యుత్‌ను ఆపివేశారు. చాలా ప్రాంతాల్లో విద్యుత్ తీగలు మనుషులకు తగిలేంత ఎత్తులో వేలాడుతుండడం, కంపచెట్లు మధ్యలో ఉండడంతో చిన్నపాటి వర్షానికి కూడా పరిస్థితి దుర్భరంగా మారుతోంది. ఈ విషయంపై విద్యుత్ ఏఈ భవానీప్రసాద్ మాట్లాడుతూ బ్రేక్‌డౌన్ సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకొని సక్రమంగా విద్యుత్ సరఫరా అందించడానికి కృషి చేస్తామన్నారు. కొన్ని ప్రాంతాల్లో వైర్లు ప్రమాదకరంగా ఉన్న మాట వాస్తవమేనని, వాటిని వీలైనంత తొందరగా సరిచేస్తామన్నారు.



కోలావూరు వద్ద ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్

చిత్తూరు | ఆదివారం | ఆగస్టు | 13 | 2017 సాక్షి

ఓలలాడించిన గజల్ శ్రీనివాస్ విభావరి



గజల్ ఆలపిస్తున్న శ్రీనివాస్

శ్రీకాళహస్తి టౌన్: పట్టణంలోని పానగల్ శ్రీ హజరత్ ఖ్వాజా సయ్యద్ షా జుంలేషా పీర్ చిస్తియల్ ఖాదరీ వలీ అల్లావారి ఉరుసు గంధోత్సవాల్లో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన గజల్ శ్రీనివాస్ సంగీత విభావరి భక్తులను ఓలలాడించింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయనకు తొలుత దర్గా కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన దర్గాను సందర్శించి, ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామి వారి అశీస్సులు అందుకున్నారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆఫ్ఘనిస్తాన్‌లో తన గీతాలకు శాంతి పథకం మెడల్ ఇచ్చారని తెలిపా రు. దానిని దర్గాలో స్వామి సమాధి వద్ద ఉంచామన్నారు. దర్గా పీఠాదిపతి సయ్యద్ అహ్మద్ చిస్తియల్ ఖాదరి, బాబా ఫరీద్, దర్గా ఉరుసు కమిటీ కన్వీనర్ ఓరుగంటి నాగేశ్వరరావు, మోహన భార్గవ, జమృద్ బాషా, రాజేశ్వరరావు, రమేషాబాబు, వెంకటేష్‌బాబు, సతీష్ పాల్గొన్నారు.

ఎస్పీడీసీఎల్‌లో 26 మందికి అవార్డులు

- ముగిసిన క్రీడా పోటీలు



క్రికెట్ విజేత జట్టుతో చీఫ్ ఇంజినీరు నందకుమార్, డీజీఎం సురేందర్

తిరుపతి రూరల్: స్వాతంత్ర్యదిన వేడుకల సందర్భంగా 2016–17లో ఉత్తమ పనితీరు చూపిన 26 మంది ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేయనున్నారు. తిరుపతిలోని ఎపీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం(విద్యుత్ నిలయం)లో స్వాతంత్ర్య దిన వేడుకల నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 15వ తేదీన ఉదయం 8.30 గంటలకు ఈ వేడుకలను డిస్కం చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హెచ్‌వై దొర ప్రారంభిస్తారు. జెండావిష్కరణ చేస్తారు. ఏర్పాట్లలో భాగంగా విద్యుత్ నిలయం ప్రాంగణంలో వేదికను నిర్మిస్తున్నారు. వేడుకల్లో భాగంగా ఉద్యోగులు, వారి పిల్లలకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. క్రికెట్ విజేతగా డ్రైవర్స్ టీమ్ నిలవగా, రన్నర్స్‌గా కార్పొరేట్ కార్యాలయం జట్టు విజయం సాధించాయి.

దేవస్థానం భూముల్లో రోడ్డుకు అంగీకరించం



పొన్నేరి భూములపై చర్చిస్తున్న ఆలయ చైర్మన్, సభ్యులు

శ్రీకాళహస్తి: తమిళనాడు రాష్ట్రంలో ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయానికి చెందిన భూముల్లో ప్రైవేటు వ్యక్తులు రోడ్డు నిర్మించుకోవడానికి స్థలం కేటాయింపును ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించమని దేవస్థానం చైర్మన్ పోతుగుంట గురవయ్యానాయుడు తెలిపారు. శనివారం రాత్రి దేవస్థానం పరిపాలన భవనంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రాష్ట్ర దేవాదాయశాఖ అధికారులు తమిళనాడు రాష్ట్రంలోని పొన్నేరు తాలుకా, వల్లూరు గ్రామంలోని శ్రీకాళహస్తీశ్వరాలయానికి చెందిన 281ఏ సర్వే నంబర్‌లో ఉన్న 24.25 ఎకరాల భూమిలో ఓ ప్రైవేటు వ్యక్తికి రోడ్డు కోసం 44 సెంట్లు ఇస్తూ 18127 నంబర్‌తో తమకు రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసిందని చైర్మన్ చెప్పారు. ఆలయ భూముల మధ్యలో ఉచితంగా ప్రైవేటు వ్యక్తికి స్థలం ఇస్తే, భూముల విలువ పడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్థలం ఇవ్వడం కుదరదని చెప్పారు. పొన్నేరు భూములు ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో బహిరంగ వేలం వేయాలని దేవాదాయశాఖను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు లోకనాథం నాయుడు, నారాయణయాదవ్, కాసరం రమేష్, గుర్రప్ప శెట్టి, అత్తింజేరి బాలాజీ, పీఎం చంద్ర, మల్లెమాల ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్

చిత్తూరు ఎడ్యుకేషన్: ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్ల కౌన్సెలింగ్ శనివారంతో ముగిసింది. లాంగ్వేజ్ పండిట్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తే ఆ ప్రక్రియ సమాప్తమవుతుందని విద్యాశాఖాధికారులు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 10,264 మంది టీచర్లు బదిలీలకు దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 9,885 మందికి బదిలీలు నిర్వహించారు. మిగిలిన 379 మందికి బదిలీలు నిర్వహిస్తే ఆ ప్రక్రియ ముగుస్తుంది.

జాడలేని బదిలీ ఉత్తర్వులు

బదిలీల కౌన్సెలింగ్ దాదాపు 97 శాతం పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు ఉత్తర్వులు అందజేయలేదు. దీంతో బదిలీలైన టీచర్లందరూ పూర్వ స్థానాల్లోనే కొనసాగుతున్నారు.

బ్లాక్ చేసిన పోస్టుల కోసం మంతనాలు

జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలో కొన్ని పోస్టులను విద్యాశాఖాధికారులు బ్లాక్ చేశారు. ఆ పోస్టులను ఏ నిబంధనల ప్రకారం, ఎవరి ఆదేశాల మేరకు బ్లాక్ చేశారో అర్థం కావడం లేదని పలువురు టీచర్లు విద్యాశాఖాధికారుల తీరును దుయ్యబడుతున్నారు. బ్లాక్ చేసిన పోస్టుల్లో తమకు అనుకూలంగా ఉన్న వారికి, టీడీపీ ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసే వారికి ఇవ్వడానికి విద్యాశాఖాధికారులు సిద్ధమయ్యారని ప్రచారం జరుగుతోంది. ఆ పోస్టులు పొందడానికి కొందరు టీచర్లు టీడీపీ నాయకులతో బేరసారాలకు దిగారు. దీంతో టీడీపీ ప్రజాప్రతినిధులు విద్యాశాఖాధికారులను ఫోన్ల ద్వారా బెదిరిస్తుండడంతో ఏం చేయాలో దిక్కుతోచక వారు కొట్టుమిట్టాడుతున్నారు.



కౌన్సెలింగ్‌కు హాజరైన ఉపాధ్యాయులు (ఫైల్)

కౌన్సెలింగ్ కోసం భాషా పండితుల ఎదురుచూపు

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషాపండితుల పదోన్నతులు ఎట్టకేలకు శుక్రవారం అర్ధరాత్రికి ముగిశాయి. అయితే కౌన్సెలింగ్ నిర్వహణపై సరైన స్పష్టత లేకపోవడంతో వందలాది మంది భాషా పండితులు శనివారం సాయంత్రం వరకు విద్యాశాఖ కార్యాలయ ప్రాంగణంలో పడిగాపులు కాశారు. ఈ విషయమై విద్యాశాఖాధికారులను వివరణ కోరగా రాష్ట్ర విద్యాశాఖ నుంచి సీనియారిటీ జాబితా రావడం ఆలస్యమవుతోందని, ఆ జాబితా వచ్చిన వెంటనే కౌన్సెలింగ్ జరుపుతామని సమాధానం ఇచ్చారు.

సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయండి

- సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి శ్రీకాంత్



ఎస్వీయూ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న శ్రీకాంత్, ప్రద్యుమ్న

యూనివర్సిటీ క్యాంపస్: స్వాతంత్ర్య దిన వేడుకల ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం కల్లా పూర్తి చేయాలని సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ ఆదేశించారు. ఎస్వీయూ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆయన జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్, జాయింట్ కలెక్టర్ గిరీషా, టీటీడీ జేఈఓ పోల భాస్కర్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్వాతంత్ర్య దిన వేడుకలకు పాసులు ఉన్నవారిని మాత్రమే అనుమతించాలని సూచించారు. స్టేడియంలో 5,580 మందికి మాత్రమే కూర్చుని వేడుక చూసే అవకాశం ఉందన్నారు. వీరిలో 2,120 మందికి వీఐపీ కుర్చీలు ఎ1, ఎ2, బి1, బి2 క్యాటగిరిలుగా కేటాయించామన్నారు. 3420 సీట్లను జనరల్ క్యాటగిరికి కేటాయించామన్నారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని, వర్షం వచ్చినా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వాతంత్ర దిన వేడుకల సందర్భంగా 12 శకటాలు ప్రదర్శిస్తామన్నారు. వేడుకలు అనంతరం నగర వీధుల్లో ప్రదర్శిస్తామన్నారు. ప్రకాశం రోడ్డు, బాలాజీ కాలనీ, తిలక్‌రోడ్డు మీదుగా ఇందిరా మైదానం వరకు శకటాలు వెళతాయన్నారు. ఈ సమీక్షలో పోలీసు బెటాలియన్ ఐజీ మీన, డీఐజీ ప్రభాకర్‌రావు, అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతీ, సబ్ కలెక్టర్ నిశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

పెరిటోనియల్ డయాలసిస్‌పై అవగాహన అవసరం



'పెరిటోనియల్ డయాలసిస్ ప్రైమరీ ' గ్రంథం ఆవిష్కరణ

తిరుపతిమెడికల్: పెరిటోనియల్ డయాలసిస్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ టీఎస్ రవికుమార్ తెలిపారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్లో శనివారం పెరిటోనియల్ డయాలసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా 20వ వార్షికోత్సవం నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. 250 మంది వైద్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ సాధారణంగా కిడ్నీ వ్యాధిన బారినపడితే డయాలసిస్ లేకుంటే కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కీమో, పెరిటోనియల్ డయాలసిస్ అనే రెండు రకాల చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. నిరుపేదలు, అతి తక్కువ ఖర్చుతో ఇంటి వద్దనే సులభతరంగా పెరిటోనియల్ డయాలసిస్ చేసుకోవచ్చన్నారు. వైద్యుల సూచనలతో అవగాహన పెంపొందించుకుంటే తరచూ ఆస్పత్రికి రాకుండానే ఇంటి వద్దనే సురక్షితంగా పెరిటోనియల్ డయాలసిస్ చేసుకోవచ్చన్నారు. అనంతరం 'పె రిటోనియల్ డయాలసిస్ ప్రైమరీ' అనే గ్రంథాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ జార్జ్ అబ్రహం, డాక్టర్ దక్షిణామూర్తి, డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ శివకుమార్, డాక్టర్ రామ్, డాక్టర్ సంపత్ పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో సీఎం జిల్లా పర్యటన

చిత్తూరు,సాక్షి: సీఎం చంద్రబాబు ఈ నెల 14, 15 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ ప్రద్యుమ్న ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీ 4 గంటలకు ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారన్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం అవిలాల హౌసింగ్ కాలనీకి చేరుకుని లబ్ధిదారులతో ముఖాముఖి జరుపుతారని చెప్పారు. సాయంత్రం 5.45 గంటలకు హౌసింగ్ కాలనీ నుంచి పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నూతనంగా నిర్మించిన ఏసీబీ ఆఫీసు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ భవనాలను ప్రారంభిస్తారన్నారు. 6.30 గంటలకు పద్మావతి అతిథిగృహానికి చేరుకుంటారన్నారు. 6.30 నుంచి 7.15 గంటల వరకు ఆన్‌లైన్ ట్రేడింగ్, ఆర్గానిక్ ఫామ్‌పై జరిగే వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొంటారన్నారు. రాత్రి 7.15 నుంచి 8.30 గంటల వరకు జిల్లా పార్టీ నాయకులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం పద్మావతి అతిథి గృహంలోనే విశ్రాంతి తీసుకుంటారన్నారు. 15వ తేదీ పద్మావతి అతిథి గృహం నుంచి 8.30 గంటలకు బయలుదేరి 8.55 గంటలకు తారకరామ స్టేడియంలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. అనంతరం 11.05 నుంచి 11.25 గంటల వరకు తేనీటి విందులో పాల్గొంటారన్నారు. అనంతరం 11.30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి రేణిగుంటకు చేరుకుని ప్రత్యేక విమానంలో గన్నవరం వెళతారని కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

18న లక్ష కుంకుమార్చన

తిరుపతి కల్చరల్: కపిలేశ్వరస్వామి ఆలయంలో కామాక్షి అమ్మవారికి ఈనెల 18వ తేదీన లక్ష కుంకుమార్చననిర్వహించనున్నారు. ఉదయం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, సంకల్పంతో కుంకుమార్చన ప్రారంభమవుతుంది. 8.30 నుంచి 11.30 గంటల వరకు మొదటి విడత కుంకుమార్చన నిర్వహిస్తారు. తిరిగి సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు రెండో విడత కుంకుమార్చన జరుగనుంది. అనంతరం నివేదన, దీపారాధన, హారతి, తీర్థప్రసాద వితరణ చేస్తారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊరేగిస్తారు.

మత్తులో 'పాడి'

- పశువులకు దాణాగా బీరు వ్యర్థం
- పాల ఉత్పత్తి పెరుగుతుందని దళారుల మోసం

అత్యాశకు పోయి బంగారు గుడ్డు పెట్టే బాతును చంపుకున్న చందంగా మదనపల్లె డివిజన్ పరిధిలో కొందరు రైతులు పశువుల్లో పాలఉత్పత్తి పెరుగుతుందన్న ఆశతో ప్రమాద కరమైన బీరు వ్యర్థాలను దాణాగా అందించి వాటి ప్రాణాల మీదకు తెస్తున్నారు. కాసిన్ని పాల కోసం వాటి జీవిత కాలాన్ని హరిస్తున్నారు. పునరుత్పత్తి సామర్థ్యం కోల్పోవడానికీ ఇది కారణమవుతోంది.


బీరు బూసా

మదనపల్లె సిటీ :

కరువు కాలంలో ఆదుకుంటున్న పాడి పశువులకు ప్రమాదం పొంచి ఉంది. మదనపల్లె డివిజన్‌లో వ్యవసాయం తర్వాత పాడి పరిశ్రమపై ఎక్కువ మంది ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. దాదాపు 25 వేల మందికి పైగా పాడి రైతులు ఉన్నట్టు సమాచారం. ఈ క్రమంలో పశువులకు బీరు పొడిని వినియోగిస్తే అధిక పాల దిగుబడిని పొందవచ్చని కొందరు స్వార్థపరులు ప్రచారం చేశారు. దీన్ని నమ్మిన రైతులు పశువులకు విషపు దాణా పెడుతున్నారు. 40 కిలోల బరువున్న బీరు పొడిని రూ.330కి పాడి రైతులకు అమ్ముతున్నారు. ఫ్యాక్టరీల నుంచి వెలువడే వ్యర్థ పదార్థాలను బయటకు తీసుకెళ్లి పడేయాల్సిందిపోయి దాన్ని ఇలా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.

కరువు రైతులను మోసం చేస్తున్న దళారులు..

పడమటి మండలాలు కరువుకు పెట్టింది. పాడిపై ఎక్కువ మంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. వారి బలహీనతను కొందరు దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. బీరు బూసా పేరుతో తమిళనాడు ప్రాంతంలోని ఫ్యాక్టరీల నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి అమ్ముతున్నారు. మొదట్లో పాలు ఎక్కువగా ఇస్తుండడంతో రైతులు ఎగబడి కొంటున్నారు. కొన్ని నెలల తర్వాత పాలు తగ్గిపోవడం, పశువులు క్షీణించిపోతుండడంతో లబోదిబోమంటున్నారు. పశువులు పునరుత్పత్తి శక్తిని కోల్పోతుండడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్టాక్ పాయింట్లు..

బీరు పొడిని అధికారుల కళ్లుగప్పి అమ్మేస్తున్నారు. పాడి రైతులకు మాత్రమే సమాచారం ఇచ్చి ఊరి పొలిమేరల్లో విక్రయిస్తున్నారు. తడి కూడా ఆరకుండా తీసుకువచ్చి రైతులకు కట్టబెడుతున్నారు. దాన్ని రైతులు తమ పాడి పశువులకు వేస్తున్నారు. మదనపల్లె రూరల్ మండలం సీటీఎం, నిమ్మనపల్లె మండలం కొమ్మిరెడ్డిపల్లె, నిమ్మనపల్లె, రెడ్డివారిపల్లె, కురబలకోట మండలం అంగళ్లు, కురబలకోట, తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె, కన్నెమడుగుతో పాటు పలు ప్రాంతాల్లో బీరు బూసా వ్యాపారం ఊపందుకుంది. రైతులు మేలుకోకుంటే ప్రమాదమేనని అధికారులు చెబుతున్నారు.

బీరు పొడి తినిపిస్తే పశువుకు ప్రమాదం..



బీరు పొడి అమ్మకాలు జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. దీంతో జరిగే అనర్థాల గురించి పాడి రైతులకు తెలియజేస్తున్నాం. బీరు తయారు చేయగా వచ్చే వ్యర్థ పదార్థాన్ని పశువులకు దాణాగా వాడితే దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయి. తడిగా ఉన్నది పెడితే పాల నాణ్యత తగ్గిపోవడంతో పాటు వాసన వస్తాయి. పాడి పశువులకు ప్రకృతి సిద్ధమైన గడ్డిని, పోషక విలువున్న ఆహార పదార్థాలను మాత్రమే ఇవ్వాలి.

– డాక్టర్ ప్రభాకర్, పశుసంవర్థక శాఖ డెప్యూటీ డైరెక్టర్, మదనపల్లె

ముగ్గురికి ఇండియన్ పోలీస్ మెడల్


సుబ్బారావు చక్రవర్తి మురళిమోహన్

చిత్తూరు అర్బన్: చిత్తూరు పోలీసు జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు ఈనెల 15న తిరుపతిలో జరిగే స్వాతంత్య్ర వేడుకల్లో ఇండియన్ పోలీస్ మెడల్ (ఐపీఎం)అందుకోనున్నారు. చిత్తూరు డీఎస్పీగా పనిచేస్తున్న సుబ్బారావుకు ప్రభుత్వం గతేడాది ఐపీఎం ప్రకటించింది. ఇక చిత్తూరు ఇంటలిజెన్స్‌లో ఉన్న మురళీమోహన్, క్రైం స్టేషన్‌లో పనిచేస్తున్న చక్రవర్తికి 2015లో ఐపీఎం ప్రకటించారు. ఈ ముగ్గురు సీఎం చేతుల మీదుగా మెడల్స్ అందుకోనున్నారు.

జాతీయ రహదారిపైకి ఏనుగులు

పలమనేరు : పలమనేరు పట్టణ సమీపంలోని జగమర్ల క్రాస్ వద్ద శనివారం సాయంత్రం నాలుగు ఏనుగులు చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపైకి వచ్చేశాయి. అరగంట పాటు అవి రోడ్డుపై నిలబడడంతో ట్రాఫిక్‌కు అంతరాయమేర్పడింది. కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో భయపడి పలువురు వాహనదారులు వెనక్కి వచ్చేశారు. స్థానికులు ఈ సమాచారాన్ని అటవీ శాఖ అధికారులకు అందజేశారు. వారు ఘటన స్థలానికి చేరుకునే సమయానికి ఏనుగుల గుంపు కౌండన్య అడవిలోంచి రోడ్డు దాటి జగమర్ల అడవిలోకి వెళ్లినట్టు గుర్తించారు. ఇన్నాళ్లు అడవి దాటి రైతుల పంట పొలాలపైకి వచ్చే ఏనుగులు ప్రస్తుతం రోడ్లపైకి వస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వ్యాసరచన పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

- అంశం 'డియర్ బాపూజీ.. యూ ఇన్‌స్పైర్ మీ'
- మొదటి బహుమతిగా రూ.50 వేలు
- తపాలా శాఖ వినూత్న ప్రయోగం

పుత్తూరు: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తపాలా శాఖ వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు పుత్తూరు పోస్ట్‌మాస్టర్ పి.రెడ్డెప్ప తెలిపారు. రెండు కేటగిరీల్లో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 18 ఏళ్లలోపు ఉన్న వారు ఒక కేటగిరీ, 18 ఏళ్లు దాటిన వారు మరో కేటగిరీగా ఎంపిక చేసి, విజేతలకు బహుమతులను అందించనున్నట్లు వెల్లడించారు. 'డియర్ బాపూజీ (మహాత్మాగాంధీ).. యూ ఇన్‌స్పైర్ మీ' అనే అంశంపై అభ్యర్థి ఇష్టమైన భాషలో వ్యాసాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఏ4 సైజు పేపర్‌లో వెయ్యి పదాలు మించకుండా వ్యాసం రాయాలని, ఇన్‌లాండ్ లెటర్ రాస్తున్న వ్యక్తులు 500 పదాలను మించకూడదని, ఈ వ్యాసాలను ఈనెల 15వ తేదీలోపు చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్, ఏపీ సర్కిల్, విజయవాడ–520003 అడ్రస్‌కు పంపాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వ్యాసాలు పంపే ఉత్తరంపైన 'లెటర్ బాక్స్ ఫర్ లెటర్ రైటింగ్ క్యాంపెయిన్' అని తప్పనిసరిగా పేర్కొనాలని సూచించారు. రూరల్ ఏరియాకు చెందిన వారు సంబంధిత పోస్ట్‌మాస్టర్ల వద్ద వ్యాసాలను సమర్పించే వెసులుబాటు ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న వ్యక్తులకు రూ.50 వేలు నగదు, 'పాట్రన్ ఆఫ్ పోస్ట్' బిరుదుతో సత్కరిస్తారని చెప్పారు. ద్వితీయ బహుమతిగా రూ.25 వేలు నగదు, 'క్యాంపెయిన్ ఆఫ్ పోస్ట్' బిరుదు అందిస్తారని పేర్కొన్నారు. మూడో బహుమతిగా రూ.10 వేలు నగదు, 'పోస్ట్‌పాల్' బిరుదును ప్రదానం చేస్తారన్నారు. సర్కిల్ పరిధిలో మొదటి బహుమతిగా రూ.25 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు, తృతీయ బహుమతిగా రూ.5 వేలు నగదు ప్రోత్సాహకాలను అందిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మరిన్ని వివరాలకు 97049 63244లో సంప్రదించాలని కోరారు.

సీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

చిత్తూరు కార్పొరేషన్: రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, తిరుపతిలో స్వాతంత్య్ర వేడుకలు జరుపుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్య్రం వచ్చి 70 ఏళ్లు పూర్తయినా సీమ జిల్లాలు వెనుకబడి ఉండడం బాధాకరమన్నారు. రాయలసీమ వాసి అయిన సీఎం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజన్, ఆర్ముగం, జయలక్ష్మి, జమలాభి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామానాయుడు

Extraordinary



కుడి ఎడమైతే..!

- ఎడమ చేతితో విభిన్న నైపుణ్యాలు
- ప్రముఖులు, అధికారులు ఎంతో మంది ఎడమ చేతివాటమే
- నేడు నేషనల్ లెఫ్ట్ హ్యాండర్స్ డే

కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అన్నారు...ఓ కవి. ఇది అక్షర సత్యం అంటున్నారు నిపుణులు. ఎంతో మంది ఎడమ చేతితో అద్భుతాలు సృష్టిస్తున్నారు. పనులను అలవోకగా చక్కబెడుతున్నారు. ఎడమ చేతివాటం వారు విభిన్న నైపుణ్యాలను కలిగి ఉన్నారు. నేడు నేషనల్ లెఫ్ట్ హ్యాండర్స్ డేను పురస్కరించుకుని 'సాక్షి' ప్రత్యేక కథనం..

చిత్తూరు రూరల్: ఎడమ చేతి వాటం ఉన్న వారిపై ఉన్న కొన్ని అపార్థాలు, అపోహలను తొలగించాలన్న ఉద్దేశంతో ప్రపంచ వ్యాప్తంగా 1976 ఆగస్టు 13న తొలిసారి నేషనల్ లెఫ్ట్ హ్యాండర్స్ డేను నిర్వహించారు. సమాజంలో అధిక శాతం మంది కుడి చేతివాటం వాళ్లే కావడం వల్ల అందుకు అనుగుణంగానే కొన్ని రకాల సాంకేతిక పరికరాలు రూపొందించారు. దీంతో ఎడమ చేతివాటం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో పాటుగా చిన్న వయసు నుంచే ఎడమ చేతివాటంపై సమాజంలో ఒకరకమైన చిన్న చూపు ఉంది. వీటిని అధికగమించి కుడిచేతివాటం వారితో పోటీ పడేలా ఎలా ఎదగాలో తెలియజేసేందుకు నేషనల్ లెఫ్ట్ హ్యాండర్స్ డే నాడు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

అనుకూలతలు..

- ఎడమచేతి వాటం వాళ్లు కుడిచేతి వాటం వారికంటే 15 శాతం అదనంగా అర్జించే పనులు చేస్తున్నారు.
- కుడిచేతివాటం వారితో పొల్చుకుంటే ఎడమ చేతివాటం వారిలో కొన్ని అనుకూలతలు ఉన్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది.
- రైట్ హ్యాండర్స్‌తో పొల్చితే లెఫ్ట్ హ్యాండర్స్ అత్యంత వేగంగా కంప్యూటర్ కీ బోర్డుపై టైప్ చేయగలరు.
- ఆలోచించడంలో, సమస్యలను పరిష్కరించుకోవడంలో రైట్ హ్యాండర్స్ కంటే లెఫ్ట్ హ్యాండర్స్ వేగంగా ఉంటారు.
- ఎడమ చేతివాటం వారు క్రీడల్లో రాణించడానికి ఎక్కువ అవకాశాలుంటాయని సర్వేల్లో వెల్లడైంది. ప్రముఖ టెన్నిస్ క్రీడాకారులంతా ఎడమ చేతివాటం వారే కావడం ఇందుకు ఉదహరణ.
- కళలు, సాహిత్యం సంగీతం ఉద్వేగాలను అదుపులో ఉంచుకోవడంలో నైపుణ్యాన్ని కలిగి ఉంటారని తేలింది.

ప్రముఖులు ..

సౌరబ్ గంగూలీ, బ్రియన్‌లారా, క్రిస్‌గేల్, గిల్‌క్రిస్ట్, యువరాజ్‌సింగ్, శిఖర్‌ధావన్ ఎడమ చేతి ప్రముఖ క్రీడాకారులు. సచిన్ టెండూల్కర్ కుడి చేతి బ్యాట్స్‌మన్ అయినా రాయడం, ఇతర పనులు ఎడమ చేతితోనే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రముఖ నటులు అమితాబ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్ కూడా ఎడమ చేతి వాటం వారే.

వంశ పారంపర్యం



ఎడమ చేతితో రాస్తున్న ఆర్డీఓ కోదండరామిరెడ్డి

చిత్తూరు రూరల్: చిత్తూరు ఆర్డీఓ కోదండరామిరెడ్డికి ఎడమ చేతి రాత వంశ పారంపర్యంగా అలవాటయింది. వారసత్వంగా ఎడమ చేతి వాటం వచ్చిందని చెప్పాలి. కోదండరామిరెడ్డి తాత రంగారెడ్డి ఎడమచేత్తో రాసేవారు. దీంతో ఆయనను చిన్నతనంలోనే అనుకరించడంతో కోదండరామిరెడ్డికి కూడా ఆ అలవాటు వచ్చింది. ఎడమ చేతి రాతను మార్చాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

కారణాలు ఇలా..

ప్రపంచ జనాభాలో 85-90 శాతం మంది రైట్ హ్యాండర్స్ ఉండగా, 7 నుంచి 9 శాతం లెఫ్ట్ హ్యాండర్స్ ఉన్నారు. ఒకటి నుంచి రెండు శాతం రెండు చేతులు వినియోగించే వారు ఉన్నట్లు గణంకాలు చెబుతున్నాయి. జన్యుపరమైన కారణాలే కుడి లేదా ఎడమ అనేది నిర్ణయిస్తాయని నిపుణులు చెబుతున్నారు. కుడి చేతివాటం ఉన్న వారికి మెదడు లోని ఎడమ వైపు 90 శాతం ప్రభావవంతంగా ఉంటే, లెఫ్ట్ హ్యాండర్స్‌కు మెదడులోని కుడి ఎడమలు సమాన ప్రభావవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు.



ఇమ్రాన్

ఆటల్లో అదుర్స్

చేయి ఏదైనా ఒక్కటే కృషి ఉంటే రాణిస్తామని, ఎడమ చేతివాటం మరింత కలిసి వస్తుందని క్రీడాకారుడు ఇమ్రాన్‌బాష నిరూపిస్తున్నారు. ఇమ్రాన్ క్రికెట్ ఆడేటప్పుడు ఫీల్డర్లు కుడివైపు నుంచి ఎడమ వైపునకు పరుగులు తీస్తారు. ఎడమ చేతివాటంతోనే మంచి బ్యాట్స్‌మెన్‌గా రాణించడంతో జిల్లా టీంలో కూడా కెప్టెన్‌గా అవకాశం వచ్చింది. పీలేరు నియోజకవర్గ క్రికెట్ అసోసియేషన్‌లో కూడ ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. -కలకడ

లెఫ్ట్ హ్యాండే నాబలం



పూతలపట్టు: పుట్టుకతోనే ఎడమ చేతి అలవాటు అయ్యింది. ఆ చేతితోనే అన్ని పనులు చేస్తున్నాను. రాయడం, క్రీడలూ అన్నీ ఎడమ చేతితోనే. నా బలం ఎడమ చేతిలోనే ఉంది. క్రికెట్‌లో బౌలింగ్, బ్యాంటింగ్ చేయాలంటే నన్నే కోరుకొంటారు. ఎడమ చేతితోనే ఎదుటి బ్యాట్స్‌మెన్‌కు ముప్పతిప్పలు పెట్టిస్తాను అంటున్నాడు పూతల పట్టుకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న నరేంద్రసింగ్. -పూతలపట్టు.

తాత అలవాటు వచ్చింది..

పాకాల పట్టణంలో నూర్ మటన్ షాపు నిర్వహిస్తున్న ఎస్.దౌలత్‌బాషా ఎడమచేతి వాటంలో ఏ పనైనా ఇట్టే చేసేస్తాడు. దుకాణంలో ఇతనే మటన్ కట్ చేస్తాడు. తన తాత అలవాటు తనకు వచ్చిందని ఆయన చెబుతున్నారు. ఎడమ చేతిలో పనులు చేయడం చాలా సులభమని పేర్కొంటున్నారు.



మటన్ కట్ చేస్తున్న దౌలత్‌బాషా

తిరుపతి మెడికల్ : వైజాగ్‌కు
తో వైద్యుడిగా ఉన్నతమైన జీ
రాలుగా తిరుపతిలోని స్విమ్
గుర్తింపు పొందారు. ఎడమ
మాట్లాడుతూ ఊహ తెలియ
అలవాటైందని తెలిపారు. ప్ర
ఒకేసారి వస్తుంది. అది స

నా జన్మ



స్విమ్స్ ఆస్పత్రిలో డీటీపీ ఆప
గా విధులు నిర్వహిస్తున్నారు.
ర్భంగా ఆమెను పలకరించగా
ఉండడం సంతోషంగా ఉం
చేశారు. చిన్న వయసు నుం
అలవాటైందని, అదృష్టంగా
-కె.సుజాత, డీటీపీ ఆపరే

ఆత్మవిశ్వా



నారాయణాద్రి హాస్పిటల్‌లో నర్సింగ్ సేవలు అందిస్తున్నాను. సాధారణంగా లెఫ్ట్‌హ్యాండ్ అలవాటు ఉన్నవాళ్లలో ఆత్మవిశ్వాసం
మెండుగా ఉంటుంది. లెఫ్ట్‌హా
చడం ఓ ప్రత్యేకతగా ఉంటు
– కె.జమున, నర

రాతలో రాణి



మదనపల్లె సిటీ : వారందరూ
చేతితో అన్ని పనులు చేసుకుం
ప్రశంసలు అందుకుంటున్నా
పట్టణం మున్సిపల్ ఉర్దూ ఉన
చదువుతున్నారు. అర్షద్ పది
అంజుమ్ ఏడో తరగతి, షేక్
తరగతి, సుమియా ఏడవ తర

లెఫ్ట్ హ్యాండ్ అదృష్టం

చెందిన డాక్టర్ వినయ్ కడియాల ఎడమ చేతి రాత
వితాన్ని సాగిస్తున్నారు. ఈయన గత ఐదు సంవత్స
స్ ఆస్పత్రిలో అనస్థీషియా వైద్యుడిగా సేవలందిస్తూ
మచేతి రాత దినోత్సవం సందర్భంగా 'సాక్షి'తో
ని నాటి నుంచి తనకు ఎడమచేతితోనే రాయడం
తి ఒక్కరికి జీవితంలో ఏదోఒక రూపంలో అదృష్టం
నాకు లెఫ్ట్‌హ్యాండ్ రైటింగ్ రూపంలో వచ్చింది.

– డాక్టర్ వినయ్ కడియాల



ధన్యం



రేటర్‌గా కె.సుజాత ఐదేళ్ల
లెఫ్ట్‌హ్యాండ్ డే సంద
గా,' మా కంటూ ఓ రోజు
ది' అని ఆనందం వ్యక్తం
ది లెఫ్ట్ హ్యాండ్
భావిస్తున్నానన్నారు.

టర్, స్విమ్స్

ఇదో మధురానుభూతి



నాపేరు రాజేష్, స్విమ్స్ ఆస్పత్రిలో 9 సంవత్సరాలుగా డీటీపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాను. 'లెఫ్ట్‌హ్యాండ్‌తో పనిచేయడం ఓ మధురానుభూతి. ఎంత ఒత్తిడి ఉన్నా సులువుగా అయిపోతుంది. ఇతరులతో పోల్చితే లెఫ్ట్‌హ్యాండ్ అలవాటు అదృష్టమే' అని చెప్పాలి.

-ఎం.రాజ , డీటీపీ ఆపరేటర్, స్విమ్స్

కుటుంబమంతా..



వరదయ్యపాళెం : వరదయ్యపాళెంలోని ప్రజావైద్యశాల పేరిట క్లినిక్ నడుపుతున్న నెల్లూరు సురేష్ ఎడమచేతితో వైద్యం చేస్తారు. మండలంలోని అయ్యవారిపాళెంకు చెందిన సురేష్ తన చిన్ననాటి నుంచే భోజనం మినహా మిగిలిన పనులన్నీ ఎడమచేతితోనే చేస్తున్నారు. అంతేకాదు ఆయన తల్లి, తండ్రి, అన్న, తమ్ముడు కూడా ఎడమచేతి వాటం వారే. ఎడమచేతితోనే ఇంజక్షన్లు చేయడం, వైద్యం అందిస్తున్నారు. 21 ఏళ్ల వయసులో బంధువుల వివాహంలో భోజనాల వద్ద వడ్డింపులలో తాను ఎడమచేతితో వడ్డిస్తుండగా అక్కడ కొందరు తనను మరోలా చూడడంతో అప్పటి నుంచి వడ్డింపుల జోలికి వెళ్లడంలేదని ఆయన తెలిపారు. చాలా మంది ఎడమ చేతితో ఏదైనా చేస్తే సెంటిమెంట్‌గా భావిస్తున్నారన్నారు.

చిన్నప్పటి నుంచి ఇదే సిలబస్



యాదమరి మండలం చిన్నిరెడ్డిపల్లె పాఠశాల ఉపాధ్యాయుడు తులసీప్రసాద్ ఎడమ చేతివాటంలోనే పాఠాలు చెబుతారు. ఎడమ చేతివాటాన్ని తప్పించాలని చిన్నప్పుడు తల్లిదండ్రులు ఎంత ప్రయత్నించినా సాధ్యపడలేదు. ఇప్పుడు టీచర్‌గా బోర్డుపై ఎడమ చేత్తోనే రాస్తూ పాఠాలు చెబుతున్నారు.

బోర్డుపై ఎడమ చేత్తో రాస్తున్న తులసీ ప్రసాద్

...్వాసం ఎక్కువ



...్యాండ్‌తో వైద్య సేవలు అందిం
...ంది.
...స్, నారాయణాద్రి హాస్పిటల్

దేవుడిచ్చిన వరం



శరీరంలో అన్ని అవయవాలు సమానమే. దేనికి ఏదీ పోటీ కాదు. అయితే రైట్ హ్యాండ్ వారితో పోల్చితే లెఫ్ట్‌హ్యాండ్‌తో రాయడం, ఇతరత్రా పనులు చేయడం ఓ మధురానుభూతిగా ఉంటుంది. లెఫ్ట్‌హ్యాండ్‌తో విద్య దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తాను.

– డాక్టర్ ఖాదర్ ఫాహిమ్, నారాయణాద్రి హాస్పిటల్

...ిస్తున్న విద్యార్థులు




... ఎడమచేతిలో రాస్తారు. అదే
...టారు. రాతలోనూ రాణిస్తూ
...రు. వీరంతా మదనపల్లె
...ృత పాఠశాలలో
...ో తరగతి, అల్ఫియా
...షాదియా యాస్మిన్ ఏడవ
...గతి చదవుతున్నారు.

షోకేస్ చకచకా కట్టేస్తారు..



ఈయన పేరు షోకేసుల జక్కన్న. పాకాల మండలం చెన్నుగారిపల్లె తాపీ మేస్త్రీగా ఈయనకు మంచి పేరుంది. మండలంలోనే గాక చుట్టుపక్కల మండలాల్లో కూడా షోకేస్‌లు చేయడంలో జక్కన్న అని పేరు తెచ్చుకున్నాడు. చిన్ననాటి నుంచే ఎడమ చేతి వాటం ఉంది. ఇతను తాపీ మేస్త్రీ పని నేర్చుకునే సమయంలోనే షోకేష్‌లు కట్టడంలో ఎడమ చేతితోనే ప్రావీణ్యం సాధించాడు.

రాయడం అదృష్టం



యాదమరి మండలం గుట్టపై హరిజన వాడ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగాను, ఎస్టీయూ అధ్యక్షుడుగా ఉన్న బాలచంద్రారెడ్డి పనులన్నీ కుడి చేత్తో చేస్తారు. రాసేది మాత్రం ఎడమచేతితోనే. చిన్నప్పుడు ఎడమ చేతి రాతను మార్చాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రయత్నించినా వీలుకాలేదు. టీచర్‌గా బోర్డుపై ఎడమ చేత్తోనో రాస్తూ పాఠాలు చెబుతున్నారు.

బాలచంద్రారెడ్డి



రైటింగ్ లెఫ్ట్..బ్యాటింగ్ రైట్



బి.కొత్తకోట: హంద్రీ–నీవా ప్రాజెక్టు మదనపల్లె సర్కిల్–3 సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న రామిరెడ్డిగారి మురళీనాథరెడ్డిది విభిన్నమైన శైలి. కర్నూలు జిల్లాకు చెందిన ఈయనకు చిన్నప్పటి నుంచి ఎడమ చేతి రాతే. ఎడమచేతితోనే రికార్డులు రాయడం, సంతకాలు చేయడం చకచకా చేసుకు పోతారు. క్రికెట్ ఆడేటప్పుడు బ్యాటింగ్ కుడిచేతితో చేస్తే, బౌలింగ్ ఎడమచేతితో చేస్తారు. మిగిలిన ఆటలన్నీ అందరిలా కుడిచేతితోనే ఆడతారు.

మురళీనాథరెడ్డి



Colour Ful Night



విద్యుద్దీపాలంకరణలో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల రోడ్డు



విద్యుత్ కాంతులీనుతున్న తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయం

త్రివర్ణ శోభితం

తొలిసారిగా రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలకు తిరుపతి ఆతిథ్యమిస్తోంది. ఎస్వీ యూనివర్సిటీ తారక రామ స్టేడియంలో జెండా పండుగకు ఏర్పాట్లు శరవేగంగా పూర్తవుతున్నాయి. తిరుపతి నగరాన్ని అందంగా మారుస్తున్నారు. ప్రధాన కూడళ్లు, పార్కులు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు రంగు రంగుల విద్యుత్ బల్బులతో వెలిగిపోయేలా అలంకరిస్తున్నారు. –తిరుపతి



ఎస్వీయూ పరిపాలన భవనం



విద్యుద్దీపాలంకరణలో ఎస్వీయూనివర్సిటీ రోడ్డు



VEHICLES FOR SALE

■ Murali Cars:I 20-13,11,Swift-13,11,10, 09,DIZAIR-10,Vista-12,11,10, EECO-12, 11, ALTO-08,Boloro-12, Indigo CS-09,08,Maruti 800-08,05. 0877-2239079, 9849244563. [T-845784]



ADMISSIONS

■ శ్రీ లక్ష్మి (VOC) జూ॥కాలేజ్, K.T.రోడ్డు, తిరుపతిలో 10thపాస్,ఇంటర్‌ఫెయిల్‌విద్యార్థులకు నర్సింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ మరియు కంప్యూటర్‌సైన్స్ ఇంజనీరింగ్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు సంప్ర: 9347762224. [T-863252]

■ ఉచిత హాస్టలుతో కూడిన ఉచిత చదువులు నర్సింగ్ MLT, ITI, N.G.R. Jr. కాలేజ్, మదనపల్లి, సంప్రదించండి సెల్: 9441574659, 9502491901. [T-421]

■ ఒకే సం.లో 10th,Inter(B.Com,BCA,BBA, BBM, B.Sc(all),M.Com, M.Sc (all), MBA (all), MCA, Diploma (all), B.Tech (all), M.Tech (all) M.Phil, Ph.D, (by Reseach) all subjects, DEd, B.Ed, MEd, (Regular, Distance Mode) 7671012678. [T-2655]

■ వెటర్నరి, అగ్రికల్చర్ డిప్లొమా కోర్సుల అడ్మిషన్స్ లాస్ట్ డేట్: 16.08.2017, NGR Jr. కాలేజ్, మదనపల్లి, ✆ 9502491901, 9441574659. [T-434]

COACHING

■ **Inter - Fail - No Problem.** Join Degree (4Y). Competitive Coaching (1Y), Degree (3Y). 9985874048, 7989564615. [C-617061]

COMPUTER EDUCATION

■ ఉచిత&రెగ్యులర్ కంప్యూటర్ శిక్షణ.Govt. Regd. ఫ్రీ కోర్సులు:DCA,PGDCA(Lab Fee Only)రెగ్యులర్ కోర్సులు:DTP,Tally,స్పోకన్‌ఇంగ్లీష్,టైలరింగ్, SSCT, 663,భవానినగర్,తిరుపతి, 9440706077. [T-5081]

DIRECT FINAL YEAR

■ B.A, B.Com, B.LiSc, B.Sc, M.A, M.Com, M.Sc, B.Tech, M.Tech URE Trust, Indian Bank Backside, Bairagipatteda, Tirupati, 7661000079, 09282228679. [T-2550]

DISTANCE EDUCATION

■ X or Inter Fail or Pass లేదా 18 సం.లు నిండినవారు BA,B.Com (C.A), BBM చేసుకొనే అవకాశం. అడ్మిషన్లు జరుగుచున్నవి.Last Date: 18.08.2017, R.S.Hari,తిరుపతి, 9247335670. [T-377]

HOME TUITION

■ Mathematics in Tirupathi Special care with strong basis in Maths for 6th to 10th (State, CBSE,IIT),Inter,Diploma better guidenceTution at your home. 8341734085, 8919686116. [T-863256]

■ 17 Years Experienced M/F Home Tutors are available to teach 1st to 10th Class all Subject (State, CBSE, IIT) at your Home. 8074917792, 9292200261. [T-4060]

ONE SITTING

■ 10th/Inter Fail? 21yrs Direct Degree (BA,B.Com,B.Sc),Ag B.Sc,B.Tech, Diploma with Regular campus student Exams: Oct17, Education World, TPT, 9515439659. [T-4077]

SPOT ADMINISSION 2017

■ **SPOT ADMINISSION 2017** B.Sc (Agricuture), B.A.M.S, M.B.B.S. Cont: 9177379123, 9492028760, www.stenora.in [K-863601]

TTC SEATS

■ **D.Ed (TTC) 2016-2017** మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. ఆసక్తి గలవారు వెంటనే సంప్రదించండి. 97017 86796, 79975 95986 [L-598140]



■ తిరుచానూరులో ఈస్ట్‌ఫేసింగ్ ప్లాట్స్ & తిరుపతిలో Indipendent Double బెడ్‌రూం హౌస్ Approved, Bank Loan సహాయంతో Construction చేసి ఇవ్వబడును.7097000137. [T-2642]

BUILDING CONSTRCTIONS

■ సివిల్ మెటీరియల్ కాంట్రాక్టర్, ఇండివిడ్యువల్ హౌసెస్,డూప్లెక్స్ హౌసెస్, కమర్షియల్ బిల్డింగ్ వాస్తుప్రకారం నిర్మించి ఇవ్వబడును.ఉదయగిరి బిల్డర్స్,94938 59332. [T-2222]

CONSULTANCY

■ ఖాళీ ఇంటిస్థలములు మరియు పాత ఇండ్ల ని సైతం నిర్మూలించి Joint Venture ద్వారా నూతనముగానిర్మించి ఇవ్వబడును. జ్యోతి బిల్డర్స్,తిరుపతి, ✆9989042233. [T-2176]

FLAT FOR SALE

■ తిరుపతి బస్టాండు, రైల్వే స్టేషన్‌కు దగ్గరలో గ్రీన్ పార్క్Apt,7th Blockలో 2వఫ్లోర్‌లోని1500 S.F. గల 3బెడ్‌రూం ఫ్లాటుఅమ్మబడును. S.F. 2700/- రూ. మాత్రమే.9441498834, 9440259750 [T-863004]

■ తిరుపతి ఆంధ్రాబ్యాంకు కాలని SS Paradise నందు Flat No.303,నార్త్ ఫేసింగ్ 1258 Sqft అమ్మబడును.& 503 నార్త్ ఫేసింగ్ బాడుగకు ఇవ్వబడును. ✆ 9701662345. [T-2238]

■ UpadhyayaNagar,NearGrandworld, 1310 Sqft, 1435 Sqft Triple/Double Bedroom Flat available for Sale.Rs.2300per Sqft Final Rate.9246998838,9440680880,7893983722 [T-81]

■ Ready to Occupy, 3 BHK Delux Flats for Sale,Front 80ft Road, Tirupati, Very Near to Chennai & Bangalore Highway, 8555975805, 9441163784. [T-5158]

విల్లా అమ్మబడును

తిరుపతి బస్టాండ్‌కు చేరువలో, హీరో షోరూంకు ఎదురుగా, తిరుపతి టెంపుల్ టౌన్ గేటెడ్ కమ్యూనిటీ నందు విల్లా అమ్మకమునకు కలదు.

✆ 8639953289

HOUSE FOR SALE

■ **తిరుపతి పట్టణం నడిబొడ్డున,** రాజన్న పార్కుకు సమీపంలో అనంతవీధి నందు రెండంస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 8639953289. [T-845790]

■ Indipendent 2BHK for Construction in Tiruchanoor Townhart Budget 42.00 Lakhs onwards.Contact Cell: 7702463156. [T-2645]

■ **చిత్తూరు,పలమనేరు రోడ్‌లో** ఇండియన్ స్కూల్ దగ్గర, ఈస్ట్ ఫేసింగ్ గల పాత ఇల్లు అమ్మబడును. Only Site Cost 1550 Sft, Price Negotiable, ✆ 8688884157. [T-2626]

LAND FOR SALE

■ తిరుపతి రూరల్, కుంట్రపాకం గ్రామం నందు (తిరుపతి బస్టాండ్ 5కి.మీ దూరంలో) రోడ్డు ప్రక్కనే 3ఎ.ల 4 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. ఎకరా 1 కోటి @ 99890 42233. [T-2175]

■ కర్నూలు జిల్లా, ఓర్వకల్లు (మం.) శకునాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆనుకుని వున్న 7 ఎకరాల 4 సెంట్ల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి), సోలార్‌పవర్ ప్లాంట్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో 7 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి) అమ్మబడును. 77991 70419. [L-598116]

LEASE

■ తిరుపతి,శ్రీనివాసపురంలోG+2బిల్డింగ్ GF పార్కింగ్,1STఫ్లోర్ 2600 sft 2ndఫ్లోర్ 2600sft స్కూల్స్‌కు,ఆఫీసులకు,క్లీనిక్‌లకు లీజుకు ఇవ్వబడును.సంప్ర: 9550906994 [C-884996]

LEASE / RENT

■ అట్టపెట్టెల కంపెని అద్దె / లీజుకు ఇవ్వబడును. ప్రకాశంజిల్లా, మద్దిపాడు (మం), గుండ్లాపల్లి గ్రామం (గ్రోత్‌సెంటర్ నందు) గల ఫ్యాక్టరీ అద్దెకివ్వబడును ✆ 91772 69027, 99494 48033 [O-595254]

PLOT FOR SALE

■ చిత్తూరు నగరం బస్టాండుకి 2 కి.మీ లోపల అప్రూవ్డ్ & నాన్ అప్రూవ్డ్ ప్లాట్లు 1200 అడుగుల నుండి మరియు 1 ఎకరం, 2 ఎకరముల స్థలములు అమ్మకమునకు కలవు. ✆ 9030247061. [T-863169]

■ తిరుపతి International Airport కు సమీపంలో మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌హబ్ చేరువలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తుడాఅప్రూవ్డ్‌ప్లాట్స్‌అమ్మబడును.9133737755. [T-845789]

■ తిరుపతి ఎయిర్‌పోర్టు కు సమీపంలో మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్ హబ్‌కు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 8790196650. [T-804844]

■ తిరుపతి, కరకంబాడి రోడ్డు, 7 Hills హైస్కూల్, దగ్గర (Near 2మద్దిమానులు) 59అంకణములు వెస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మబడును.సంప్ర: 99088 37456. [T-2230]

■ తిరుపతి IIT,IISER, హైవేకి ఆనుకొని పూర్తిగా అభివృద్ధి పరచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. 98480 24768. [T-4080]

■ M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2234]

■ అప్పలాయిగుంట మెయిన్ రోడ్, కాయం గ్రామపంచాయతిలో తుడ అప్రూవల్ ప్లాట్స్ సేల్స్& New House కావాలన్నా వారికి కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. ✆ 8897012799. [T-2644]

■ తిరుచానూరు రోడ్డు పద్మావతి కళ్యాణమండపం వెనుక నారాయణపురం నందు 30 అ.ల రోడ్డుకు పడమర ముఖము కల్గిన 33x56అ.లు గల 51 అం.ల ప్లాటు అమ్మకమునకు కలదు. 9949093939. [T-5184]

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/- మాత్రమే. ✆0863-2261313, 94904 51313 [G-46]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

SALE / RENT

■ Tirupati,K.T.Road, Swarna Residency 6th Floor, Flat No.601A (2600 Sft) 601B (2400 Sft) North facing fully furnished for sale/Rent. 24 lt Water, 9951333889. [T-2659]


TOLET

■ తిరుపతి తనపల్లి క్రాస్ దగ్గర రఘునాథ్ రిసార్ట్స్ నార్త్ గేట్ ప్రక్కన క్రొత్తగా నిర్మించిన 5BHK పార్కింగ్, పార్క్ గల ఇండిపెండెంట్ హౌస్ గెస్ట్‌హౌస్,బ్యాంక్ హాలిడేహోమ్స్‌గానిఅద్దెకుఇవ్వబడును. 9849046921. [T-863251]

■ గాంధీపురం, పద్మావతి మహిళా యూనివర్శిటీ దగ్గర, తిరుపతి నందు 2000 Sqft ఆఫీసులకు, గోడౌన్‌కు బాడుగకు ఇవ్వబడును. ✆ 9440728879, 9502207603. [T-5583]

■ 2BHK House, 2nd Floor , 24 hrs Water, North Face Rent: Rs.10,000/-, Near Iscon Temple, Tirupati, Cell: 9849868902. [T-5187]

■ తిరుపతి వైకుంఠపురం, ఆర్చి నుండి మహిళ యూనివర్శిటి దారిలో మెయిన్ రోడ్డు ప్రక్కన 5 అంతస్తుల (15,500 చ॥అ॥) అపార్టుమెంటు కాలేజీలకు బాడుగకు ఇవ్వబడును.9849646396 [C-617208]



కంప్యూటర్లు-ల్యాప్‌టాప్స్

■ కొత్త కంప్యూటర్లు(పాత ధరలకే). సెకండ్స్ కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ 8వేల నుండి కలవు. (3నెలల వారంటితో),పాతవి అప్‌గ్రేడ్, ఎక్స్ఛేంజి బిల్లుంటే కొనబడును. ఉద్యోగస్తులకు 50% ఇన్‌స్టాల్‌మెంట్స్, S.V.కంప్యూటర్సు: 7396755495. (కొత్త కంప్యూటర్లు కొన్న వారికి హెల్మెట్ ఫ్రీ) [T-5540]

ASTROLOGY




■ జ్యోతిష్యం ద్వారా అన్ని రకాల సమస్యలకు పరిష్కారం, డిగ్రీ చదివినవారు ఉద్యోగమా? వ్యాపారమా? తెలుసుకోండి. వివరాలకు:Star Center,తిరుపతి,9395383173. [T-5174]

NUMEROLOGY

■ పేరులోఒకఅక్షరం మార్పుద్వారా అదృష్టాన్ని పొందండి. సమస్య ఏదైనా పరిష్కారం ఒక్కటే అదే పవర్ ఆఫ్ న్యూమరాలజీ. డా॥నెహ్రూ, డా॥ కిరణ్‌నెహ్రూ,న్యూమరాలజిస్ట్, 9392426726. [T-863009]

BUSINESS SERVICES



BUSINESS OFFER

■ మైనపువత్తులు తయారు చేసి రోజూ 2700/- సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం, కొంటాం. నో చార్జెస్. శ్రీనివాస కేండిల్స్ & డాల్స్. ఫోన్ : 73583 34171 / 99404 68903 [V- 596885]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-169]

■ మైనపువత్తులు తయారుచేసి రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకులు మేమే ఇస్తాం, కొంటాం. No Charges. సంప్ర॥ శాంతి క్యాండిల్స్. సెల్: 7550180671, 7550180681 [K-614437]


DEALERS

■ LUMO GLOBAL BEVERAGES కంపెనీ యొక్క మినరల్ వాటర్ బాటిల్స్ కొరకు జిల్లాలోని అన్ని మండలాలకు డీలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.సంప్ర: 8121162646/86 [C-617211]

FOREIGN EXCHANGE

■ Thomas Cook Foreign Exchange, Tirupati, your one stop solution for all Forex needs, send money to relatives abroad, pay Foreign University Fee, Buy/ Sell Foreign Currency and Prepaid Travel Cards at the Best Rates,✆ 9848847703, 0877-6640761 for more details. [T-845974]

MARRIAGE SERVICES



వధువు కావలెను

■ తిరుపతిలో ఉన్న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగికి 62 సం.లు వివాహము చేసుకొనుటకు 45 సం. పైబడిన పిల్లల బాధ్యతలేని వధువు కావలెను. సంప్రదించండి: 9703552519. [T-2231]

■ SC-మాల హిందు. 38 సం.(లేట్‌మ్యారేజి)Govt. జాబ్/5'.6"/BA/నెలకు 35వేలరూ.జీతం,మంచి ప్రాపర్టి కలదు.30-37సం.లోపు SCమాల వధువులు సంప్ర:S.V.మ్యారేజిలింక్స్,TPT, 8331857429. [T-5178]

వరుడు కావలెను

■ వాల్మీకి(బోయ)23సం./5/తెలుపు/B.Comజాబ్ చేసే బోయ వరుడు కావలెను. ఫోటో, జాతకంతో సంప్ర: S.V.మ్యారేజిలింక్స్, తిరుపతి, 83318 57429, 9491317409, svmlinks@gmail.com [T-5177]

MARRIAGE CONSULTANCY

■ అన్ని కులముల వారికి వివాహ సంబంధములు కుదర్చబడును. ఫోటో, వివరాలతో సంప్ర:S.V.మ్యారేజి లింక్స్, తిరుపతి. 8331857429 (W) , 9491317409,svmlinks@gmail.com [T-5131]

TOURS & TRAVELS



యాత్రా స్పెషల్

■ 7-9-17 కర్ణాటక, కావేరి పుష్కర యాత్ర 8రో. 8,550/-,22.9.17,పంచ ద్వారకలు-2 జ్యోతిర్లింగాల యాత్ర 13 రో. 16,250/-, 23.10.17 కార్తీక మాస కాశీ యాత్ర 14రో. 11,550/-, వి.మల్లికమ్మ,తిరుపతి,9849216233, 7382080237. [T-845588]

■ రామ్మూర్తి యాత్రా స్పెషల్! కావేరి పుష్కరాల ప్రత్యేక యాత్ర. 11&14.09.2017 2రోజులు యాత్ర రూ.1550, శ్రీరంగం, చిదంబరం, కుంబకోణం.9441891921, 93962 43700. [T-2232]



■ LED బల్బులు తయారీ కొరకు కావలెను. గ్రామీణ యువత & గృహిణులకు నెలకు 20 వేలు ఆదాయం పొందేలా కుటీర పరిశ్రమల ద్వారా జీవనోపాధి.Make in India పథకంలో భాగంగా SSS అనే నినాదంతో LEDబల్బులు కుటీర పరిశ్రమను NHF వాటికి అసెంబ్లింగ్ కిట్లు సరఫరా చేసి తిరిగి కొనుగోలు చేస్తుంది.తిరుపతి అర్బన్ & రూరల్ వారు సంప్ర:9966823090, 7981167546. [T-845973]

■ GST, CDSL Approval / GST SUVIDHA కేంద్రాలకు చిత్తూరు జిల్లా ఏరియాల వారిగా Franchisees ఇవ్వబడును.9177800021, 9121499729. [T-845866]

■ Wanted Sales Executives to work in HDFC Bank,Tirupati, Contact Cell: 9000127129, 8886120830. [T-863255]

■ తిరుపతిలో మోహన్‌సాయి మోటార్స్ ఫైనాన్స్ ఆఫీసు నందు పనిచేయుటకు 30సం.లు పైబడిన M/F అకౌంటెంట్ కావలెను. జీ:9,000,✆0877-2227979. [T-845926]

మిగతా క్లాసిఫైడ్స్ 11వ పేజీలో

■Wanted Teachers Part Time Timings: 8.30A.M-1.00P.M for Higher Biology, English,Social.St.Paul'sSchool,KLMHospital ,Renigunta, 9010141122, 9010736000. [T-823188]

■ తిరుపతిలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ Male/Female కావలెను. 9 గం॥ డ్యూటీ జీతం: 6500, 7000, Age: 18 to 40yrs, ✆ 9032224442. [T-2631]

■ **Hero Fincorp** Car loan DSA Wanted Executives Chittoor & Kadapa Districts Contact Cell: 9885404222 [T-2203]

■ **జాబ్స్:** BBMC బ్రాంచీలలో ట్రైనీ మేనేజర్గా పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన Age: 26 సం॥ యువతి యువకులు కావలెను. నోఫీజు ✆ 9676093840 [T-5113]

■ బెంగుళూరు, Hyd, చెన్నై నందు ప్రముఖ MNC కంపెనీలలో MBA, MCA, B.Tech,M.Tech,Diploma, ITI వారికి జాబ్స్‌కలవు.✆ 7093976549. [T-2627]

■ **తిరుపతిలో త్వరలో నూతన భవనములోనికి మారుతున్న** Lotus Hospital నందు పనిచేయుటకు అనుభవంగల ANM, GNM, B.Sc నర్సింగ్,OT సిస్టర్స్, రిసెప్షనిస్ట్ (FemaleOnly), ల్యాబ్ టెక్నీషియన్,ఆయాలు, వార్డు బాయ్స్ కావలెను. సంప్ర: Lotus Hospital, వరదరాజనగర్, తిరుపతి, ✆ 0877-2252962, 9573422456. [T-2223]

■**తిరుపతిలోని**Fitness Institute**లో**పనిచేయుటకు అర్హత,అనుభవం కల్గిన యోగా లేడి ట్రైనర్స్, రిసెప్షనిస్ట్, ఇంఛార్జ్‌స్‌కావలెను.వ:18-40సం.లోపు, భోజనం & వసతి . స్త్రీలకు మాత్రమే. 9515686264. [T-2656]

■ **అనుభవం గల టిఫెన్ మాస్టర్, పానీ పూరి** చాట్ మాస్టర్ కావలెను. సంప్రదించండి:D.R.మహల్ రోడ్, తిరుపతి, సెల్: 9177728339, 7013712546. [T-5188]

■**వంటమనిషి కావలెను : నెల్లూరు ప్రకాశ్ నగర్‌లో** పనిచేయుటకు 35 సం॥ల లోపు వయస్సు గల బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. తమ కుటుంబం ఉండుటకు వసతి కలదు. బ్రాహ్మణ, ఆర్యవైశ్యులు మాత్రమే. సంప్ర : 99495 56556. [NA-93]

■Real Estate లో Single /Double Houses & Apartment Flats Sales చేయుటకు Commission Agents కావలెను. JRT Group, ✆ 8897012799. [T-2643]

■Urgent**గా**టెలికాలర్స్,క్యాషియర్స్, ఇంచార్జ్, కం.ఆపరేటర్, డెలివరి బాయ్స్ కావలెను. అన్ని రకాల Pvt/Govt.Out Sourcing ఉద్యోగాలకు: 7997604165 (Tirupati). [T-2212]

■MNC **లో పనిచేయుటకు** BPO (Voice/ Non Voice) Tech Support Executives కావలెను. ట్రైనింగ్ ఇచ్చి Join చేయించబడను. S:15K-25K, 91824 97779, 7997604165. [T-2211]

■**తిరుపతిలో ఉన్న ప్రముఖ రెస్టారెంట్‌లో** పనిచేయుటకు సౌత్ ఇండియన్ టిఫిన్ మాస్టర్, చైనీస్ మాస్టర్, గ్రైండింగ్ మాస్టర్, టీ మాస్టర్ & స్టాల్ బాయ్స్ కావలెను. Ph : 99859 52327 [V-581]

■**సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్ వైజర్స్** (Male) అరగొండ (చిత్తూర్)లో పని చేయుటకు కావలెను. ఫోన్ :7799017694 [HA-3784]

■ **SP రామ్ రాయలసీమ జూనియర్ & డిగ్రీ కాలేజ్**, తిరుపతి-చంద్రగిరి నందు ఫిజిక్స్, కెమిస్ట్రీ, తెలుగు, కంప్యూటర్స్, ఇంగ్లీష్, సంస్కృతం JL's కావలెను. 9440860778, 8121215355. [T-5157]

■**రామానుజ సర్కిల్ తిరుపతిలో జెంట్స్‌రెడిమేడ్ షాపులో** పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయజీతం. ✆ 9703050098. [T-5183]

■**జిల్లా అంతటికి / డీలర్/ఏజెంట్ కావలెను.** ప్రభుత్వ రంగ ఉద్యోగాలు పెట్టుబడి లేకున్నా, 10th to MBA, Office/రూం కలవారు అధిక ఆదాయంకై & P/F జాబ్‌కి సంప్ర: 9247159687. [T-2227]

■**ఆఫీసులోపనిచేయుటకు**10th,ఇంటర్‌చదివికంప్యూటర్స్‌నాలెడ్జివున్నవారుకావలెను.నెలకు4వేలు జీతం(పేదవారు)ఉద్యోగం అవసరమున్నవారు మాత్రమే: S.V.మ్యారేజి లింక్స్, తిరుపతి,8331857429 [T-5179]

■**పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు లో** ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■**హోటల్ నందు పనిచేయుటకు 3సం॥ అనుభవం** గల మేనేజర్, అకౌంటెంట్, సౌత్ ఇండియన్ మాస్టర్స్ కావలెను, హోటల్ విక్రమ్, తిరుపతి,✆ 92469 91199. [T-58]

■ Wanted Delivery Boys for Cordial Couriers. Salary 12,000/- to 18,000/- Need Bike, Driving License and Smart Phone. 80969 77706. [T-2979]


■ **VJR బిల్డర్స్ & డెవలపర్స్, తిరుపతిలో** పనిచేయుటకు Diploma 2 సం. అనుభవం కల్గిన & Auto Cad తెలిసిన వారు & Site సూపర్‌వైజర్స్ కావలెను. 9908557055. [T-2660]

■**మెడికల్ షాపునందుపనిచేయుటకు** D-ఫార్మసీ లేదా డిగ్రీ చదివిన అమ్మాయిలు కావలెను. జీ: 5వేలు-7,500/- అనుభవం Shiftను బట్టి 8A.M - 8 P.M, 9 A.M - 6.30 P.M. 93938 88999. [T-2236]

■ నెల్లూరు, హైద్రాబాద్ వృద్ధుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు, నర్సులు, వార్డ్ బాయ్స్, భార్యభర్తలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర : 95424 45666. [NA-7130]

■Wanted Field Officer(మండలాలవారిగా) for Aadhaar Verification by Door to Door, Sal: 10,000+ Incentives, స్మార్ట్‌ఫోన్ Compulsary. గమనిక: ఇంతకముందు ఈ పనిపట్ల అవగాహన కల్గిన పు/స్త్రీ కావలెను.సంప్ర: 9701426101. [T-83]


■**తిరుపతి ఏరియాలో పనిచేయుటకు 40 సం॥** లోపు సెక్యూరిటీ గార్డ్సు కావలెను. ఫ్రీ రూము, భోజనము. ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి: 92464 26492, 81850 97088. [N-878361]



సాక్షి హెల్త్ కేర్




CARDIOLOGY



■డా॥సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజి), ప్రముఖ గుండె వైద్య నిపుణులు,సంపూర్ణ గుండెచికిత్స,2Dఇకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఇంటెన్సివ్‌కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258183. [T-845917]

CHEST PHYSICIAN



■**డా॥ ఎస్.సుబ్బారావు**, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు.రూయాహాస్పిటల్,S.V. అలెర్జీ & చెస్ట్ హాస్పిటల్.రెడ్డి&రెడ్డి కాలని(కళ్యాణ జ్యువలరీ వీధి, తిరుపతి, 2254208,9441486168. [T-845785]


■**డా॥ ఎస్.సూర్యప్రకాష్**, MBBS, DNB (చెస్ట్) DTCD, FCCP (USA)ఊపిరితిత్తులు, ఆస్తమా, నెమ్ము స్పెషలిస్ట్, సూర్య మల్టీస్పెషాలిటీ& ఎమర్జెన్సీ హాస్పిటల్, సాయిసుధ హాస్పిటల్ లైన్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతి, 0877-2280567. [T-845798]

DERMOTOLOGY



■**సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్**, 208-బి, కోటకొమ్మలవీధి,Opp.వినాయక స్వామిగుడి,తిరుపతి, 0877-2252526,లేజర్ హేర్‌రిమూవల్, Hairloss, Skin Whitening, TattooRemoval Treatments. [T-845969]

DIABETOLOGIST



■**డా॥పి.కృష్ణప్రశాంతి,M.D.,DFID,సీనియర్ ఫిజీషియన్&డయాబెటాలజిస్ట్**,షుగరు, బి.పి, థైరాయిడ్, జ్వరములకు, దీర్ఘకాలిక వ్యాధులకు,పసిరికలు,కాలువాపులకు,గర్భిణీ స్త్రీలలో మెడికల్ వ్యాధులకు వైద్యము చేయబడును.హర్షితహాస్పిటల్,రెడ్డి&రెడ్డి కాలనీ,తిరుపతి,✆0877-2255357, 2251116. [T-845767]

■**డా॥సి.చంద్రశేఖర్‌రెడ్డి**,MBBS,M.D(Gen.Med) షుగరు,బి.పి.గుండెజబ్బులు,ఊపిరితిత్తులు,అన్ని రకముల కీళ్ళ వ్యాధులు,జ్వరము,తలనొప్పి, థైరాయిడ్, జీర్ణకోశవ్యాధుల నిపుణులు, మేఘన హాస్పిటల్,రెడ్డి&రెడ్డి కాలనీ,Tirupati, ✆ 0877-2227290, 9390493245, 9395527256. [T-845902]


■ **డా॥ బి.కోటేశ్వరరావు, షుగర్ వ్యాధి నిపుణులు**, ~~5000~~/-, 999/- లకే పరీక్షలు చేయబడును. భవానీనగర్, ఆంజనేయస్వామి గుడి ఎదురుగా,తిరుపతి,0877-2288555, 2288811. [T-845963]

DIAGNOSTIC CENTRE



■**మోడల్ డయాగ్నోస్టిక్ సెంటర్** :అన్ని రకములైన రక్త పరీక్షలు మరియు హార్మోన్ల పరీక్షలు,డిజిటల్ఎక్స్‌రే, ఇ.సి.జి,పి.యఫ్.టి, స్కానింగ్,వీడియోఎన్‌డోస్కోపికలవు.సం:రెడ్డి&రెడ్డికాలనీ,తిరుపతి. 9666138962 [T-845783]

ENDOCRINOLOGY



■**డా.ఎ.శైలజ**,MD,DM,తిరుపతిలో షుగర్,థైరాయిడ్&హార్మోన్ సమస్యలకు సూపర్ స్పెషాలిటి వైద్యసేవలు అందిస్తున్న ఏకైక ఎండోక్రైనాలజి హాస్పిటల్,తిరుమల హాస్పిటల్స్10-25-3-119, మానస టిఫన్ సెంటర్ వెనుక, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, 0877-2226609, 95156 14824. [T-4201]

EYE




EYE CARE CENTRE

■ డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, MS (Oph).**సప్తగిరి ఐ కేర్ సెంటర్**,746-ఎఫ్,తిరుమల బైపాస్‌రోడ్డు తిరుపతి. కంటి వైద్యనిపుణులచే కంటి పరీక్షలు,ఆపరేషన్లు& జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్న వారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును.వీరు(Madurai),Bangalore,Hyd,చెన్నై లో ప్రత్యేక శిక్షణపొందినారు.(Govt. Employees కు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యముకలదు.✆ 98490 12366,2280488,సం॥వేళలుసా.3to9P.M [T-845595]

■**డా॥ ప్రసన్న కుమార్ రెడ్డి**, MS, వెన్నెల సూపర్ స్పెషాలిటీ కంటి & దంత వైద్యశాల, ప్రభుత్వ ఉద్యోగులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యము కలదు. సంప్రదించండి:502B, 1st Floor, Opp.SBI, K.T. Road, Tirupati, Cell: 0877-2228266. [T-4543]

■ **ప్రీతి ఐ హాస్పిటల్**, డా॥ప్రీతిమొహంతి, Ex. Chief Surgeon, Vasan in TPT శుక్లం ఆపరేషన్ అనుభవజ్ఞులు. కొర్లగుంట జంక్షన్, SBI ATM ప్రక్కన, తిరుపతి ✆ 0877-2282286, 9393458357 [T-4742]

GASTROENTEROLOGIST



■ డా॥S.**అన్వర్‌బాషా** MBBS; DNB (Gen Surg) ఎండోస్కోపిస్ట్, ల్యాపరోస్కోపిక్ & జనరల్ సర్జన్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ(Ex.SVIMS) ల్యాపరోస్కోపి ద్వారా అపెండిక్స్, గాల్‌బ్లాడర్ స్టోన్స్,గర్భసంచిఆపరేషన్లు.వీడియో-ఎండో స్కోపి ద్వారా అల్సర్,అసిడిటి,గ్యాస్ట్రబుల్, అజీర్ణము,గుండెల్లోమంట,తగ్గని కడుపునొప్పులకు పరీక్షలు/చికిత్స. హెర్నియా, థైరాయిడ్, రొమ్ముట్యూమర్లు,క్యాన్సర్,ఫైల్స్,ఫిస్టులా,ఫిజర్స్, హైడ్రోసిల్‌కుఆపరేషన్లు.జాండిస్,లివర్‌జబ్బులు,డయాబెటిక్ ఫుట్‌కేర్. M.M.Hospital, D.No. 18-1-92/B,యశోదానగర్,Opp.ఆంధ్రాబ్యాంక్, K.T.రోడ్డు,తిరుపతి,2255226, 8500051279. [T-845768]

■**డా॥ S.హరినాథరెడ్డి**, M.S, FMAS., సీనియర్ ల్యాపరోస్కోపిక్&ఎండోస్కోపిక్,గ్యాస్ట్రో జనరల్ సర్జన్.డయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్,కడుపునొప్పులకు,అపెండిసైటిస్,పిత్తాశయంలోరాళ్ళు, థైరాయిడ్‌గడ్డలకు,రొమ్ముగడ్డలకు,హెర్నియా, హైడ్రో సీల్, మొలలు,ఫిస్టులా, ఫిజర్,రక్తనాళాల వ్యాధులకు, గర్భకోశవ్యాధులకు, ఒవేరియన్ ట్యూమర్లకు,డయాబెటిక్ ఫుట్‌ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, ✆ 0877- 2255357, 2251116. [T-845766]

■డా॥గోపికృష్ణారెడ్డి,దండోలు,M.S., P.D.C.C., (Surgical Gastroen terology) అల్సర్,జాండిస్,రక్తవాంతులు, దీర్ఘకాలిక విరోచనాలు, రక్త విరోచనాలు చూడబడును. సంప్రదించండి డి.బి.ఆర్. & ఎస్.కె.సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డి.బి.ఆర్.హాస్పిటల్ రోడ్, Near TMC ,తిరుపతి, ఫోన్:0877-2223512, 2222443. Video Gastroscopy, Colonoscopy, Laparoscopic, Appendicectomy, Cholecystectomy etc. [T-845968]


■డా. రమేష్, M.S(Gen.Surgery) శస్త్ర చికిత్స వైద్యనిపుణులు. ల్యాపరోస్కోపిక్ సర్జన్, అపెండిసైటిస్, పిత్తాశయంలో రాళ్ళు, జీర్ణకోశ వ్యాధులు, థైరాయిడ్ గడ్డలు, రొమ్ములో గడ్డలు, హైడ్రోసిల్, హెర్నియా, మొలలు, పిస్టులా, నరముల ఉబ్బుట, కాలేయ సంబంధిత సమస్యలు, 24గం. ఎమర్జన్సీ సదుపాయం. K.R.హాస్పిటల్, ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్,తిరుపతి, 0877-2231999. [T-4042]

GYNECOLOGIST




■ **డా. బి.చైతన్య**, M.S(OBG) **స్త్రీల వైద్యనిపుణులు** సాధారణ కాన్పులు,గర్భిణీ స్త్రీల సమస్యలు,గర్భకోశవ్యాధులు,పిల్లలు లేనివారికి చికిత్స. 24గం. ఎమర్జన్సీసదుపాయం.K.R.హాస్పిటల్, ఓల్డ్ మెటర్నిటీహాస్పిటల్‌రోడ్,తిరుపతి,0877-2231999. [T-4043]

JOINT REPLACEMENT



■**డా॥ వి.సునందకుమార్ రెడ్డి M.S.Ortho** గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము కల ఉద్యోగస్థులకు పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ కీళ్ళ మార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు నారాయణాద్రి హాస్పటల్ నందు ఉచితంగా చేయబడును. ఫోన్ : 7799810108. [P-2241]


NEURO



■**Dr.T.M.Nagesh,**M.D.,D.M.(Neuro) 24hrsస్ట్రోక్‌కేర్‌సెంటర్,న్యూరోఎమర్జెన్సీ,ఐ.సి.యూ,సంప్ర:పద్మావతి మల్టీస్పెషాలిటీస్ క్లినిక్,ప్రభుత్వఉద్యోగులకు రీఎంబర్స్‌మెంట్‌కలదు.Tirupati.3255449, 2231599. [T-845786]

■డా॥ M.సుధాకర్‌రావు M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, 0877-2250600, 9949916060. [T-4031]

RHEUMATOLOGY



■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank,జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-5599]

YOGA & NATURE CARE



■ **నేచరోపతి వైద్య విధానం ద్వారా అధిక బరువు** డయాబెటీస్, సైనస్, మైగ్రేన్, థైరాయిడ్, PCOD,నడుము, మెడ, కీళ్ళనొప్పులు నయం చేయబడును.✆ 9848358195. [T-2237]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మట్కా ఆడుతున్న నలుగురు అరెస్టు



నిందితులను అరెస్టు చూపుతున్న పోలీసులు

చిత్తూరు అర్బన్: నగరంలో మట్కా(కాట్న) ఆడుతున్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం టూటౌన్ సీఐ వెంకటప్ప ఆధ్వర్యంలో తోటపాళ్యం ప్రాంతంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఇక్కడ మట్కా ఆడుతున్న వేలూరుకు చెందిన కె. బాబు (59),చిత్తూరుకు చెందిన ఎం.సుధాకర్ (38), కె.రాజా (58),కె. సుబ్రమణ్యం (75)ను అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.2,020 నగదు, పలు స్లిప్పులను స్వాధీనం చేసుకున్నారు. కాగా గత వారం మట్కా కేసులో పట్టుబడ్డ 9 మందిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. తనిఖీల్లో ఎస్‌ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, రవిప్రకాష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పూల మార్కెట్‌లో దుకాణాల కేటాయింపు



లక్కీడిప్ నిర్వహిస్తున్న కార్పొరేషన్ అధికారులు

చిత్తూరు అర్బన్: నగరంలోని కొంగారెడ్డిపల్లె రైతు బజార్‌లో కార్పొరేషన్ అధికారులు శనివారం పూల మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. చర్చివీధిలో ఉన్న పూల మార్కెట్ అగ్నిప్రమాదంలో కూలిపోయిన విషయం తెలిసిందే. దీంతో వ్యాపారులను కొంగారెడ్డిపల్లెకు తీసుకొచ్చి ఇక్కడ దుకాణాలకు కేటాయించారు. వ్యాపారులకు లక్కీడిప్ నిర్వహించి దుకాణాలను కేటాయించారు. కార్పొరేషన్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, డిప్యూటీ మేయర్ సుబ్రమణ్యం, డిప్యూటీ ఇంజినీరు విజయకుమార్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి నాగేంద్ర, టీడీపీ నాయకులు ప్రవీణ్, బద్రీనారాయణ, రాజశేఖర్‌నాయుడు పాల్గొన్నారు.

లెక్క తేలుతోంది..!

విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నా.. ఇంకా బడి బయట పిల్లలు ఉంటూనే ఉన్నారు. దీంతో వీరందరినీ పాఠశాలల్లో చేర్పించడం కోసం తాజాగా విద్యార్థి గణన చేపట్టారు. అయితే ఈ సర్వే నత్తనడకన సాగుతోంది.



సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు

- ప్రత్యేక యాప్ ద్వారా బడిబయట పిల్లల గుర్తింపు
- నత్తనడకన సాగుతున్న సర్వే
- మరోసారి గడువు పెంచిన అధికారులు

చిత్తూరు రూరల్: మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాలలు కలిపి మొత్తం 135 ఉన్నాయి. వీటి పరిధిలో బడి బయట ఉన్న పిల్లలు 2,600 మంది వరకు ఉన్నారని ప్రభుత్వ అంచనా. ఈ సంఖ్యను తేల్చేందుకు పూర్తిస్థాయిలో విద్యార్థి గణన చేపట్టాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందులో నమోదు చేసిన వివరాలతో కూడిన ఏపీజీఆర్ యాప్ ద్వారా ఎన్యూమరేటర్లు విద్యార్థి గణన చేపడుతున్నారు. ఆధార్ సంఖ్య ఆధారంగా ఒక్కో విద్యార్థిని గుర్తించి పాఠశాలకు కేటాయించిన కోడ్ ద్వారా విద్యార్థి చదివే పాఠశాల, తరగతిని నమోదు చేస్తున్నారు. దీనిద్వారా అనుమానం ఉన్న చోట నేరుగా పాఠశాలకు వెళ్లి విద్యార్థి వివరాలు తెలుసుకోవచ్చు.

1032 మందిని మాత్రమే గుర్తించారు..

మండలంలో విద్యార్థి గణన సర్వేను గత 50 రోజులుగా చేపడుతున్నారు. అయినా ఇంత వరకు పూర్తి కాలేదు. దీని ద్వారా ఇప్పటి వరకు 1,032 మందిని మాత్రమే గుర్తించారు. ఇక మైగ్రేషన్ కింద 641 మంది, అండర్ ఏజ్‌గా 44 మంది, వయసు మళ్లిన వారి కింద 94 మంది మండలంలో ఉన్నట్లు అధికారులు తేల్చారు. మరో 759 మంది వివరాలను ఈనెల15లోపు సిబ్బంది నమోదు చేయాల్సి ఉంది.

కొనసాగు..తోంది

తరచూ సర్వేర్‌లో సమస్యలు తలెత్తుతుండడం వల్ల ఈ సర్వే నత్తనడకన సాగుతోంది. దీనికితోడు అధికారులు ఇచ్చిన సమాచారం తప్పుల తడకగా ఉండడంతో ఎన్యూమరేటర్లు తలలు పట్టుకుంటున్నారు. బడి బయట పిల్లలను గుర్తించేందుకు నానా తంటాలు పడుతున్నారు. సర్వే ఆలస్యమవుతుండడంతో అధికారులు గడువును ఇప్పటికే రెండుసార్లు పెంచారు. తొలుత ఆగస్టు 5వ తేదీ పూర్తి చేయాలని, ఆ తర్వాత 7వ తేదీకి అనంతరం ఈనెల 15 వరకు గడువిచ్చారు.

త్వరగా పూర్తి చేస్తాం.

సర్వేను పకడ్బాందీగా నిర్వహిస్తున్నాం. చివరి రెండు రోజుల్లో పూర్తి నివేదికను రూపొందిస్తున్నాం. బడి బయట ఉన్న ప్రతి విద్యార్థిని గుర్తించి పాఠశాలలో చేర్పిస్తాం. –సెల్వరాజ్, ఎంఈఓ

దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర

చిత్తూరు రూరల్: దేశాభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని డాక్టర్ సుదర్శన్ అన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక నెహ్రూ యువకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత కోసం ప్రవేశపెట్టే పలు సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆ కేంద్ర జిల్లా కో– ఆర్డినేటర్ భరత్ అన్నారు. కార్యక్రమంలో ఎంసీ.బాబురెడ్డి, మస్తానయ్య, శ్రీదేవి, నిరంజన్, హరీష్, మోహన్‌ల తోపాటు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సుదర్శన్

స్టేషన్ ఎదుటే భార్యను చావబాదిన భర్త

చిత్తూరు అర్బన్: తమ మధ్య నెలకొన్న తగాదాలను పరిష్కరించుకోవడానికి స్టేషన్‌కు కౌన్సెలింగ్ కోసం వచ్చిన భర్త.. అక్కడే భార్యను చావబాదాడు. తల పగిలిన భార్య ఆసుపత్రిలో చేరి భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం చిత్తూరు నగరంలోని మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈ ఘటన చోటు చేసుకుంది. పొద్దుటూరుకు చెందిన హమ్మద్ యూసఫ్, గుర్రంకొండకు చెందిన కాజాభాను దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇద్దరినీ కౌన్సెలింగ్ కోసం చిత్తూరుకు పిలిపించారు. పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తుండగా కొద్ది సేపటికి బయటకు వచ్చిన యూసఫ్, తన భార్యను సైతం బయటకు రమ్మన్నాడు. వచ్చిన వెంటన కుటుంబ సభ్యులతో కలిసి కాజాభానుపై దాడి చేశాడు. ఈ గొడవలో కాజాభాను తలకు గాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యదుతో వన్‌టౌన్ ఎస్‌ఐ ఉమామహేశ్వర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిన్ని కృష్ణయ్యలు.. బుజ్జి గోపికలు



ఆర్‌కే.మోడల్ స్కూల్‌లో..



విజయం పాఠశాలలో..



క్యాంఫర్డ్ పాఠశాలలో..




హైగ్రీవ పాఠశాలలో..



శ్రీచైతన్య పాఠశాలలో..

నగరంలోని వివిధ పాఠశాలల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో హాజరై అలరించారు. ఉపాధ్యాయులు శ్రీకృష్ణ కుచేలుడి స్నేహబంధాన్ని, శ్రీకృష్ణ లీలలను నాటకం ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన ఉట్టికొట్టించడం, నృత్యప్రదర్శన ఆకట్టుకున్నాయి. – చిత్తూరు ఎడ్యుకేషన్

వెండితెర తెలుగు/తమిళం



శ్రీగురునాథ – ఫిదా
రాఘవ – లై
దేవి –వండర్ ఉమెన్(ఇంగ్లీషు)
విజయలక్ష్మి – నేనే రాజు నేనే మంత్రి
చాణుక్య – గౌతమ్‌నంద
ఎంఎస్ఆర్ – జయ జానకి నాయక
ఆనంద – రాక్షసి
వెంకటేశ్వర – పొదువాగ యన్ మనసు తంగం (త)

రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్వునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజెనిస్

2. భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3. అవిశ్వాస తీర్మానంపై సభ్యులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4. 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5. దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6. ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7. 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) ప్రైవేటీకావు

8. రాజకీయ పార్టీలు జారీ చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9. ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

10. యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

11. 'మెయిడ్ ఇన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒకసారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

12. ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

13. పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసిజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

14. కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 50 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

15. 'బఫర్ స్టేట్' అంటే..?
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

16. రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

17. ఫ్రెంచ్ భాషా పదం 'లేజాఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

18. 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రొసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫ్యాక్టో లా

19. దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

20. 'అసైలమ్' అంటే..?
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

21. ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ -20(2) పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

22. ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

23. లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

24. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

25. ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కుంచుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

26. అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' (Aristocracy) అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

27. ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

28. భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

29. ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాస్
2) హెన్రీ -XIV క్లాస్
3) హెన్రీ -XX క్లాస్
4) హెన్రీ -XVI క్లాస్

30. రాష్ట్రపతి అధికారమైన 'సమన్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

31. 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

32. 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

33. రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫ్యాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

34. ఆర్టికల్ - 123 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

35. న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) ఆల్ట్రా వైరస్

36. 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసిజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

37. శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

38. ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ నియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్విభజించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్పాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

39. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

40. 'ఫిలిబస్టర్' అంటే?
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

41. పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెఢీటన్ 4) యాక్సెప్టెన్సీ

42. 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురేటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్‌నెస్ 4) క్లోజర్

43. 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

44. 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర (Iron curtain) ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 4) విన్‌స్టన్ చర్చిల్

45. 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

46. అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతి కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

47. 'రాజ్యాంగబద్ధతావాదా'నికి (Constitutionalism) సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైనవే

48. 'పునరాయనం' (రీకాల్) అంటే?
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

49. 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనేది ఏ రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

50. 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 4	7) 3	8) 1	9) 2	10) 1
11) 3	12) 2	13) 4	14) 2	15) 3
16) 2	17) 2	18) 1	19) 4	20) 3
21) 2	22) 2	23) 1	24) 1	25) 4
26) 1	27) 2	28) 4	29) 1	30) 3
31) 2	32) 4	33) 2	34) 2	35) 1
36) 4	37) 3	38) 2	39) 1	40) 3
41) 2	42) 2	43) 3	44) 4	45) 1
46) 4	47) 4	48) 4	49) 1	50) 3

2017 ICC Women's World Cup Winner?



N. Vijayender Reddy
Subject expert
Hyderabad

GENERAL AWARENESS

1. Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
1) Nicola Blackwood
2) Jill Black 3) Brenda Hale
4) Amber Rudd
5) Luciana Berger

2. Which country won the women's cricket world cup in July 2017?
1) Australia 2) England
3) India 4) South Africa
5) New Zealand

3. The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
1) April 27 2) May 27
3) June 27 4) July 27
5) August 27

4. Dorgria Kondh tribe is in the news recently. These people live in:
1) Rajasthan 2) Jharkhand
3) Chhattisgarh
4) Odisha 5) West Bengal

5. Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
1) Bhopal 2) Gandhinagar
3) Lucknow 4) Ranchi
5) Agra

6. Which of the following companies has acquired eBay India?
1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

8. Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



BANK
POs, Clerks & Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

29. Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

32. Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

37. Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes


38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1




ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





కనుక్కోండి

కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.



ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



నాన్నా చెప్పవా?

శిలాజాలు ఎలా రూపొందుతాయి?


డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా



లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండం లోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాత్ర జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.

కనుక్కోండి జవాబు: 3



గుర్తించండి

కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft
palm
jewel
shovel
ginger
oyster
necklace
elephant


d	q	s	m	l	a	p	w	z
e	r	h	z	i	r	l	t	s
c	i	o	l	c	e	j	n	w
a	t	v	e	o	g	s	a	o
l	f	e	w	t	n	h	h	i
k	a	l	e	n	i	z	p	q
c	r	l	j	s	g	b	e	y
e	o	y	s	t	e	r	l	z
n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?


1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది



అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య 50,000



చుక్కలు కలపండి.. రంగులు వేయండి



రేపటి నుంచి ఇస్కాన్‌లో

శ్రీకృష్ణాష్టమి వేడుకలు

- 15 సాయంత్రం ఉట్లోత్సవం
- 16న ప్రభుపాదులవారి జయంతి
- లక్షల మంది భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రేవతి రమణదాస్ ప్రభు



శ్రీకృష్ణ జన్మాష్టమి స్వాగత ఆర్చి

తిరుపతి కల్చరల్: నగరంలోని ఇస్కాన్ కమల మందిరంలో ఈనెల 14వ తేదీ నుంచి మూడు రోజుల పాటు శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మందిరం అధ్యక్షుడు రేవతి రమణదాస్ తెలిపారు. శనివారం ఇస్కాన్ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14వ తేదీన టీటీడీ క్యాలెండర్ ప్రకారం తిరుపతిలో జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఇస్కాన్ క్యాలెండర్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఇస్కాన్ మందిరాల్లో ఈనెల 15న శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించనున్నారని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు తిరుపతి మందిరంలో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 16వ తేదీన ఇస్కాన్ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీల ఏసీ.భక్తివేదాంత స్వామి ప్రభుపాదుల వారి 121 జయంతి వేడుకలు ఉంటాయని పేర్కొన్నారు. వరుసగా ప్రభుత్వం సెలవులు రావడంతో ఈ ఏడాది లక్షకుపైగా భక్తులు మందిరాన్ని దర్శించుకుంటారనే అంచనాతో పటిష్ట ఏర్పాట్లు చేపట్టామన్నారు. మూడు ప్రత్యేక క్యూలను ఏర్పాటు చేసి వృద్ధులు, వీఐపీలు, టీటీడీ ఉద్యోగులు, సామాన్య భక్తులు సులభతరంగా రాధాగోవిందులను దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రసాద వితరణ, వైద్యశిబిరం, తాగునీటి సౌకర్యం సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 14న ఉదయం సాయంత్రం 6 గంటలకు శ్రీకృష్ణాష్టమి పోటీలలో విజేతలకు టీటీడీ క్రీడా మైదానంలో బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. అనంతరం మందిరంలో ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు. మూడు రోజులూ రాధాగోవింద, అష్టసఖులను ప్రత్యేక అలంకరణలో కొలువు తీర్చనున్నామని తెలిపారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన ఫల, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరిం చనున్నట్లు చెప్పారు. శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టత, శ్రీకృష్ణుడి లీలల తెలిపే విధంగా ప్రత్యేక నృత్య రూపకాలు, నాటికల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తుల భజనలు ఉంటాయన్నారు. 15వ తేదీన సాయంత్రం టీటీడీ క్రీడా మైదానంలో ఉట్టి ఉత్సవం వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఇదే రోజు రాత్రి రాత్రి 11 గంటలకు రాధాగోవిందులకు మహా శంఖాభిషేకం ఉంటుందన్నారు. భక్తులందరూ విచ్చేసి రాధాగోవిందులను దర్శించుకోవాలని కోరారు. సమావేశంలో ఇస్కాన్ మందిరం ఉపాధ్యక్షులు రూపేశ్వర చైతన్యదాస్, లక్ష్మీపతిగౌరదాస్, పీఆర్‌ఓ లీలాపారాయణదాస్ పాల్గొన్నారు.

సర్వాంగ సుందరంగా ఇస్కాన్ మందిరం

శ్రీకృష్ణ జన్మాష్టమి, ప్రభుపాదులవారి జయంతి వేడుకలను పురస్కరించుకొని ఇస్కాన్ మందిరాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ ఆవరణ, బయట భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలను ఏర్పాటు చేశారు. కృష్ణమాయలు తలపించేలా, శ్రీకృష్ణుడి లీలలను తెలిపే విధంగా ప్రత్యేక బొమ్మలతో ఆలయాన్ని కొలువు దీర్చారు. చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టే టీటీడీ క్రీడా మైదానంలో ప్రత్యేకంగా వేదిక, షెడ్లను ఏర్పాటు చేశారు. నగరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ఆహ్వానిస్తూ ప్రత్యేకంగా అర్చిలు పలుచోట్ల ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలంకరణతో ఏర్పాటు చేసిన దేవతామూర్తుల కటౌట్లు ఆకట్టుకుంటున్నాయి.

కాణిపాకంలో భక్తుల రద్దీ

కాణిపాకం: వరసిద్ధి వినాయకస్వామివారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ అధికమైంది. మూడు రోజుల పాటు వరుసగా ప్రభుత్వ సెలవు రోజులు కావడంతో దూర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వంద, యాభై, పదిరూపాయల టికెట్ క్యూలన్నీ భక్తుల రద్దీతో నిండాయి. భక్తులందరికీ శీఘ్రదర్శనం కల్పించడం కోసం ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణం పరిశీలన

కాణిపాకం ఆలయ అభివృద్ధిలో భాగంగా అగరంపల్లె నుంచి కాణిపాక ఆలయం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు రహదారి పనులు నిలిచిపోయిన తీరును కలెక్టర్ ప్రద్యుమ్న శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రికార్డులు, కోర్టును ఆశ్రయించిన వారి పూర్తి వివరాలపై నివేదిక సిద్ధం చేయాలని తహసీల్దార్ ప్రసాద్ బాబును ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా తీసుకుంటున్న చర్యలపై అధికారులను ప్రశ్నించారు. ఎస్‌ఐ నరేష్‌బాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



కుమారుడి చేత అక్షరాభ్యాసం చేయిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

వరసిద్ధుని సన్నిధిలో కలెక్టర్ ప్రద్యుమ్న

కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారిని శనివారం జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం ఏఈఓ రవీంద్ర బాబు, వేదపండితులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం మూషిక మండపంలో కలెక్టర్ కుమారుడు విక్రమాదిత్యకు అక్షరాభ్యాసం చేయించారు. స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అర్చక, వేదపండితులు, అధికారులు అందజేశారు.

ఆడికృత్తికకు ముస్తాబు

- రేపు భరణి అభిషేకం
- రూ.1.20కోట్లతో సీసీ రోడ్డు





తనపల్లె పద్మగిరిగుట్టపై ఆలయం, పద్మగిరిగుట్టపైకి వెళ్లేందుకు కొత్తగా వేస్తున్న రోడ్డు

తిరుచానూరు: తిరుపతి రూరల్ మండలం తనపల్లె పద్మగిరి గుట్టపై వెలసిన శ్రీ బాలజ్ఞాన దండాయుధపాణి స్వామి ఆలయం ఆడికృత్తిక మహోత్సవాలకు ముస్తాబైంది. సోమవారం స్వామి వారికి భరణి అభిషేకం నిర్వహించనున్నారు. మంగళవారం వేకువజాము నాలుగు గంటలకు ఆడికృత్తిక తొలికావడి చెల్లింపు, 4.30 గంటలకు మహాభిషేకం, ఆరు గంటలకు విశేష దీపారాధన, 6.30 గంటలకు దివ్యదర్శనం ఉంటుంది. రాత్రి పది గంటలకు ఏకాంతసేవ నిర్వహించనున్నారు. మహోత్సవంలో భాగంగా అదే రోజు సాయంత్రం స్వామి వారికి వీధోత్సవం నిర్వహించనున్నారు. ఆలయం విద్యుత్ దీపాలు, పచ్చని తోరణాలతో నూతన శోభను సంతరించుకుంది. గుట్టపైకి వెళ్లేందుకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి నిధులు(ఆర్‌డీఎఫ్) రూ.1.20కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. స్వామి వారి దర్శనానికి తిరుపతి పరసరాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ప్రత్యేక క్యూలు ఏర్పాటుచేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రోడ్డుకిరువైపులా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటుచేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తనపల్లె, నల్లమానుకాలువ, కుంట్రపాకం గ్రామస్తులు అన్నప్రసాద వితరణ చేయనున్నారు.



మధురగానం

తిరుమల శ్రీవారి సహస్ర దీపాలంకార సేవ సందర్భంగా శనివారం శ్రీవారిని కీర్తిస్తూ ప్రముఖ గాయని శోభరాజు మధురంగా గానం చేశారు. 'సకల సంగ్రహం..., పద్మము నేను పర ఆత్మ నేను..' తదితర అన్నమాచార్యులవారి సంకీర్తనలు భక్తులను మైమరపించాయి.

\- సాక్షి, తిరుమల

సాక్షి తిరుపతి సిటీ
www.sakshi.com
ఆదివారం 13-8-2017

స్వేచ్ఛా విన్యాసం

తిరుపతిలో స్వాతంత్ర్య ఏర్పాట్లు తుది అంకానికి చేరాయి. పదాతి దళాల రిహార్సల్స్‌తో తారకరామ స్టేడియం మార్మోగుతోంది. శనివారం ఏర్పాటు చేసిన బైక్ రైడర్స్ విన్యాసం చూపరులను చూపుతిప్పకోనీయకుండా చేసింది.

IVలో



తిరుపతిలోని ఎస్వీయూ స్టేడియంలో అబ్బురపరిచిన బైక్ రైడర్స్ విన్యాసం

పుణ్య పుష్కరిణి

- పక్కాగా శ్రీవారి పుష్కరిణికి మరమ్మతు
- ఈ నెలాఖరులోపు అందుబాటులోకి..



తిరుమలలోని శ్రీవారి పుష్కరిణిలో ఉన్న బావులను శుద్ధి చేస్తున్న కార్మికులు

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు పక్కాగా సాగుతున్నాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో ఈ పనులు పకడ్బందీగా చేస్తున్నారు.

పుష్కరిణి ప్రాశస్త్యం

గరుత్మంతుడు వైకుంఠం నుంచి స్వామి పుష్కరిణిని తీసుకొచ్చి ఇక్కడ కొలువుదీర్చాడని, సాక్షాత్తు వేంకటేశ్వర స్వామివారు తన దేవేరులతో కలిసి ఈ పుష్కరిణిలో పవిత్ర స్నానం చేశారని పురాణాలు చెబుతున్నాయి. స్వామి పుష్కరిణిలో భక్తులు అతిపవిత్రంగా భావించే ఏడు బావులున్నాయి. వీటిలో స్వామి పుష్కరిణితోపాటు రామ, గోమతి, మార్కండేయ, సరస్వతి, అగ్ని, యమతీర్థాలున్నాయి. శ్రీవారి దర్శనానికి ముందు భక్తులు ఈ పుష్కరిణిలో స్నానం చేయడాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. పుష్కరిణి స్నానంతో

▶ మిగతా IIలో

మనసు పాడిన సన్నాయి పాట

IIలో



మహతి కళాక్షేత్రంలో గోకులాష్టమిని పురస్కరించుకుని తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సినీ సంగీత గానామృతం కార్యక్రమంలో నృత్యం చేస్తున్న కళాకారిణి


అర్ధరాత్రిలో సీవీఎస్‌ఓ తనిఖీలు

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనార్థం అలిపిరి మార్గంలో కాలినడకన వచ్చే భక్తులకు భద్రతాపరంగా కల్పించాల్సిన ఏర్పాట్లపై టీటీడీ సీవీఎస్‌ఓ ఆకే.రవికృష్ణ శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు తనిఖీలు చేపట్టారు. అలిపిరి పాదాల మండపం వద్ద ఉన్న కౌంటర్‌లో దివ్య దర్శనం టోకెన్ల జారీని పరిశీలించారు. అక్కడి భక్తులతో నేరుగా మాట్లాడి దివ్యదర్శనం టోకెన్ల జారీ, టైం స్లాట్ విధానంపై అవగాహన కల్పించారు. క్యూ పద్ధతిలో టోకెన్లు పొందాలని, సెక్యూరిటీ సిబ్బందికి సహకరించాలని సూచించారు. తిరుమలలో పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, లగేజీని కౌంటర్లలో డిపాజిల్ చేయాలని కోరారు. కాలిబాట మార్గంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. నడక మార్గంలో భద్రతా సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతకుముందు అలిపిరి చెక్ పాయింట్‌లో తిరుమలకు వెళ్లే వాహనాలను తనిఖీచేశారు. తిరుమలకు వచ్చే భక్తులకు నిషేధిత వస్తువుల గురించి అవగాహన కల్పించాలని అక్కడి టీటీడీ భద్రతా సిబ్బందికి, ఎస్పీఎఫ్ సిబ్బందికి సూచించారు. ఎస్పీఎఫ్ డీఎస్పీ శంకర్ రావు, ఏవీఎస్వో గంగరాజు పాల్గొన్నారు.



భక్తులకు సూచనలిస్తున్న సీవీఎస్‌ఓ రవికృష్ణ

తిరుచానూరు
(శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం)



సోమవారం: ఉదయం 7 గంటలకు అష్టదళపాద పద్మారాధన సేవ. **టికెట్టు:** ఒకరికి రూ. 300. లడ్డు, వడ ఇస్తారు.

బుధవారం: ప్రతినెలా మొదటి బుధవారం ఉదయం 7గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.2 వేలు. వీరికి లడ్డు, వడతోపాటు ఉత్తరీయం, జాకెట్ పీస్ ఇస్తారు.

గురువారం: ఉదయం 7.30 గంటలకు తిరుప్పావడ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.600. వీరికి లడ్డు, వడ, దోశ, అప్పం, జిలేబి, మురుకు ప్రసాదంగా ఇస్తారు.

శుక్రవారం: ఉదయం 5.30 గంటలకు అమ్మవారి మూలమూర్తికి అభిషేకం జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.400. లడ్డు ఇస్తారు.

వస్త్రాలంకరణ సేవ
ప్రతి శుక్రవారమూ తెల్లవారుజాము ఉదయం 5.30 గంటలకు జరిగే అభిషేకంలోనే వస్త్రాలంకరణ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఇద్దరికి రూ.10వేలు. వీరికి లడ్డు, వడ, ఉత్తరీయం, జాకెట్‌ను బహుమతిగా ఇస్తారు.

లక్ష్మీపూజ
ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు లక్ష్మీపూజ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.116. జాకెట్ పీస్ ఇస్తారు.

సహస్రదీపాలంకరణ సేవ
ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు ఆస్థాన మండపంలో జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.516

శనివారం : ఉదయం 7 గంటలకు సామవేద పుష్పాంజలి సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.300. ప్రసాదంగా లడ్డు, వడ ఇస్తారు.

కల్యాణోత్సవం
ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.500. వీరికి ఉత్తరీయం, జాకెట్ పీస్, లడ్డు, వడ బహుమానంగా ఇస్తారు.

కుంకుమార్చన సేవ
ప్రతిరోజూ (రద్దీ సమయంలో మినహాయిస్తే) ఈసేవ జరుగుతుంది. **టికెట్టు:**ఇద్దరికి రూ.200. వీరికి రెండు లడ్డూలు ఇస్తారు.

ఊంజల్ సేవ
శుక్రవారం మినహా రోజూ సాయంత్రం 5 గంటలకు ఊంజల్ సేవ జరుగుతుంది. రూ.116 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

సుప్రభాత సేవ
ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు, శుక్రవారం తెల్లవారుజాము 3.30 గంటలకు ఈ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

ఏకాంత సేవ
ప్రతి రోజూ రాత్రి 8.45 గంటలు, శుక్రవారం రాత్రి 9.15 గంటలకు ఏకాంత సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

సహస్రనామ, నిత్యార్చన సేవ
ప్రతి రోజూ ఉదయం 5.20 గంటలకు, శుక్రవారం 4 గంటలకు సహస్రనామ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25
ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు, శుక్రవారం 4.30 గంటలకు నిత్యార్చన సేవ జరుగుతుంది. రూ.25 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు





సంగీత దర్శకుడు కోటి, ఐజీ ఆర్‌కే.మీనా, కుటుంబ సభ్యులతో మలేషియా మినిస్టర్ గణపతిరావు


సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో సంగీత దర్శకుడు కోటి, మలేషియాకు చెందిన మంత్రి గణపతిరావు, ఏపీ స్పెషల్ పోలీస్ బెటాలియన్ ఐజీ ఆర్‌కే.మీనా ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు.

వీనుల విందుగా వేణుగానం



సాక్షి, తిరుమల: తిరుమల నాదనీరాజనం వేదికపై శనివారం వేణుగానం వీనుల విందుగా సాగింది. చెన్నైకి చెందిన మాలా చంద్రశేఖర్ బృందం ఈ కచేరి నిర్వహించింది. పలువురు వాగ్గేయకారులు రచించిన భక్తిసంకీర్తనల్ని ఆమె తన వేణువుపై పలికించారు. కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు.

సైకో వీరంగం


గాయపడ్డ మహిళ

సాక్షి, తిరుమల: తిరుమలలో శనివారం మానసిక స్థితి సరిగాలేని ఉత్తరాదికి చెందిన అర్జున్ బాగల్ వీరంగం చేశాడు. స్థానిక పీఏఎస్‌సీ–4 వద్ద పారిశుద్ధ్య పనులు నిర్వహించే తిరుపతికి చెందిన కార్మికురాలు జానకిపై కర్రతో దాడి చేశాడు. ఆమె తలకు తీవ్ర గాయమైంది. వెను వెంటనే ఆమెను అశ్విని ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. తర్వాత దాడి చేసిన వ్యక్తిని ఏవీఎస్‌వో చిరంజీవి అదుపులోకి తీసుకుని విచారించి, తిరుపతికి తరలించారు.

పుణ్య పుష్కరిణి

▶ Iవ పేజీ తరువాయి

పాపాలు తొలగిపోయి స్వామి ఆశీస్సులతో సిరిసంపదలు చేకూరుతాయని భక్తుల నమ్మకం.

రోజుకు 20 వేల మంది భక్తులు స్నానం
శ్రీవారి పుష్కరిణిలో సుమారు కోటి లీటర్ల నీటిని నిల్వ చేయవచ్చు. ప్రతిరోజూ సరాసరి 20 వేల మంది భక్తులు ఈ పుష్కరిణిలో స్నానాలు ఆచరిస్తుంటారు. భక్తుల రద్దీ ఉన్న రోజుల్లో 50 వేల మంది వరకు స్నానాలు చేస్తుంటారు.

నిరంతరాయంగా రీసైక్లింగ్
స్వామి పుష్కరిణిలో నీరు నిరంతరం శుద్ధి చేస్తుంటారు. శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా ఒక నెల రోజులపాటు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్న చిన్న మరమ్మతులు చేస్తున్నారు. ఈ నెల రోజులపాటు పుష్కరిణి హారతి ఉండదు. ఇప్పటికే నీటిని పూర్తిగా తొలగించారు. మరమ్మతు పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. పనులు పూర్తి కాగానే చివరి పది రోజులు పుష్కరిణిలో నీటిని నింపి బ్రహ్మోత్సవాల ముందుగానే పూర్తిగా సిద్ధం చేస్తారు. టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం ప్రణాళికాబద్ధంగా పనులు నిర్వహిస్తోంది.

శ్రీవారికి రూ.14.68 లక్షల విరాళం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారికి శనివారం రూ.14.68 లక్షల విరాళం అందింది. ఇందులో నిత్యాన్నప్రసాదం ట్రస్టుకోసం రూ.13.68 లక్షలు, విద్యాదానం ట్రస్టుకోసం రూ.లక్ష అందింది. తల విభాగంలో భక్తులు డీడీలు అందజేశారు.

మనసు పాడిన సన్నాయి పాట


పాటలు పాడుతున్న కళాకారుడు

తిరుపతి కల్చరల్: గోకులాష్టమిని పురస్కరించుకొని తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో 'మనసు పాడింది సన్నాయి పాట' పేరుతో మహతి కళాక్షేత్రంలో శనివారం రాత్రి నిర్వహించిన సినీ సంగీత గానామృతం శ్రవణానందకరంగా సాగింది. ముఖ్య అతిథులుగా తుడా చైర్మన్ నరసింహయాదవ్, డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి, ఆంధ్రాబ్యాంకు డీజీఎం గణపతిరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గోకులాష్టమిని పురస్కరించుకొని తిరుపతి ఫిలిం సొసైటీ మహతిలో రెండు రోజుల పాటు సినీ సంగీత పాట కచేరి నిర్వహించడం అభినందనీయమన్నారు. చక్కటి సాహిత్య విలువలతో కూడిన సినీ పాటలను తిరుపతివాసులకు అందించి పరవశింపజేయడం సంతోషకరమన్నారు. ప్రముఖ గాయనీ, గాయకులు కాకినాడ శివప్రసాద్, మాన్యచందన, జి.హర్షవర్ధన్, సముద్రాల శ్రుతిక, హెబ్సిబీ సుమధురమైన సినీ సంగీత పాటలను గానం చేసి శ్రోతుల హృదయాలను ఓలలాడించారు. నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని..., ఈ నల్లని రాలలో..., భలే మంచి రోజు.., శేషశైలా వాసా..., పాడుతా తియ్యగా... వంటి పాటలను ఆలపించి ప్రేక్షకుల హృదయాలను రంజింపజేశారు. కాగా ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు మనసు పాడింది సన్నాయి పాట కార్యక్రమం ఉంటుందని తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఇందులో ప్రముఖ గాయకుడు చంద్రతేజ (విల్సన్), చిన్నారి గాయనీ, గాయకులు కె.గణేష్, మాన్యచందన చే సినీ సంగీత విభావరి ఉంటుందన్నారు. ప్రణతి, మేఘన ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి ఫిలిం సొసైటీ అధ్యక్షుడు గురివిరెడ్డి, కార్యదర్శి సీఆర్‌కే.శేషగిరావు, కోశాధికారి బుజ్జిబాబునాయుడు, ఎస్.సుబ్రమణ్యం, శాంతావాణి, రాజ్యలక్ష్మి, ప్రసాద్‌రావు, అనసూయ, బండి మదుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

తిరుమల సేవల వివరాలు / సోమవారం

సేవ	సంప్రదించాల్సిన సమయం	సేవా సమయం	టికెట్టు ధర	భక్తుల సంఖ్య
తోమాల సేవ	ఏకాంతం (భక్తుల అనుమతి లేదు)			
అర్చన	ఏకాంతం (భక్తుల అనుమతి లేదు)			
కల్యాణోత్సవం	10.00	12.00	రూ.1000	2
ఆర్జిత బ్రహ్మోత్సవం	12.30	14.00	రూ.200	1
డోలోత్సవం(ఊంజలసేవ)	11.00	13.30	రూ.200	1
వసంతోత్సవం	13.30	15.00	రూ.300	1
సహస్ర దీపాలంకరణసేవ	17.00	17.30	రూ.200	1
ఏకాంత సేవ	(భక్తులకు అనుమతి లేదు)			



కాణిపాకంలో సేవల వివరాలు



సమయం	సేవ
4 నుంచి 5 వరకు	సుప్రభాతము, బిందు తీర్థం
5 నుంచి 5.30 వరకు	నిజ రూపదర్శనం
5.30 నుంచి 6 వరకు	ప్రత్యేక అభిషేకం
6 నుంచి 7.30 వరకు	సర్వదర్శనం
7.30 నుంచి 8 వరకు	క్షీరాభిషేకం
8 నుంచి 9 వరకు	సర్వదర్శనం
9 నుంచి 10 వరకు	ప్రత్యేక అభిషేకం
10 నుంచి 11 వరకు	సర్వదర్శనం
11 నుంచి 12 వరకు	ప్రత్యేక అభిషేకం
12 నుంచి సా॥ 4.30 వరకు	సర్వదర్శనం
సా॥4.30 నుంచి 5 వరకు	నిజరూపదర్శనం
5 నుంచి 5.30 వరకు	ప్రవచనాలు
5.30 నుంచి 5.45 వరకు	ఆలయ శుభ్రత
5.45 నుంచి 6.15 వరకు	క్షీరాభిషేకం
6.15 నుంచి 6.45 వరకు	మహాహారతి
6.45 నుంచి రాత్రి 9.30 వరకు	సర్వదర్శనం
రాత్రి 9 నుంచి 9.30 వరకు	ఏకాంత సేవ

ఆకాశవాణిలో నేటి కార్యక్రమాలు (103.2, 107.5 MHz)

తెల్లవారుజామున
3.00–6.00 : తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సుప్రభాతం, తోమాల, కొలువు సేవలు ప్రత్యక్ష ప్రసారం.
ఉదయం
6.00: ప్రబోధ గీతం
6.05: ఆంగ్లంలో వార్తలు
6.10: సూర్యదేవుని, క్రైస్తవ భక్తి గీతాలు
6.30: బైబిల్ సూక్తులు
6.35: చేను– సేద్యం
6.45: ప్రాంతీయ వార్తలు
6.55: సంస్కృత వార్తలు
7.00: ప్రసార విశేషాలు
7.05: వార్తలు
7.15: ఆరోగ్య సలహాలు
7.45: రాగం–భావం(పాత, కొత్త సినీగీతాలు)
8.15: ఆంగ్లంలో వార్తలు
8.35: బాలానందం
9.00: మధుమేహ వ్యాధిపై ప్రత్యక్ష ఫోన్ ఇన్ కార్యక్రమం
9.30: జోష్ (కొత్త పాటలు)
10.00: సుస్థిర వికాసం– విజ్ఞానశాస్త్ర ధారావాహిక – తొమ్మిదవ భాగం
10.30: స్వేచ్ఛాసుమం
11.00: స్వాతంత్ర వాణి
11.30: వివిధభారతి కార్యక్రమాలు
మధ్యాహ్నం
12.00: ఆంగ్లంలో వార్తలు
12.05 : చంద్రగిరి (సుమధుర గీతాలతో కూర్చిన సినిమా పాటలు)
12.30: వార్తలు
12.40 : చిత్రసీమ
01.10: పసిడి పంటలు
01.20 : ప్రాంతీయ వార్తలు
01.30: మన్‌చాహే గీత్ (హిందీపాటలు)
2.30: ఏకవిత్రగానం
3.00: నాటిక
04.00 : శాస్త్రీయ సంగీతం
04.30 : వనితాలోకం
సాయంత్రం
5.00: మీమాట మీపాట
5.30: మా సౌభాగ్య వెరీ వెరీ గుడ్– ధారావాహిక హాస్యనాటిక
6.00: ఆంగ్లంలో వార్తలు
6.05: ప్రసార విశేషాలు
6.10: సంస్కృత వార్తలు
6.15: ప్రాంతీయ వార్తలు
6.25: జాబులు– జవాబులు
6.45: అన్నమయ్య పదమంజరి
7.05: వార్తలు
7.15: పంటసీమలు– భూసారం– కుటీర పరిశ్రమలు– కె.భార్గవిగారి ప్రసంగం
7.45: చిత్రాంజలి
రాత్రి
8.00: ప్రాంతీయ వార్తలు
8.10: హలో అభిరుచి
9.00: ఆంగ్లంలో వార్తలు
9.30: సైన్స్ సీరియల్
10.00: రవి వాసరీయ సంగీత సభ
11.00 : ప్రసార సమాప్తి



బాలమురళి వేణుగానం



అశోక్‌నగర్‌లోని రాయలసీమ పబ్లిక్ పాఠశాలలో గోకులాష్టమి వేడుకలు

హే కృష్ణా..



స్ప్రింగ్‌డేల్ స్కూల్ విద్యార్థుల సందడి

తిరుపతిలోని పలు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులు రాధా, గోపిక వేషధారణలో, విద్యార్థులు శ్రీకృష్ణుని అలంకరణలో సందడి చేశారు. ఉట్టికొట్టి పండగ చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విశేషంగా ఆకట్టుకున్నారు. పలువురు వక్తలు, పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. *– తిరుపతి ఎడ్యుకేషన్*



భవానీనగర్‌లోని సిల్వర్ ఓక్స్ పాఠశాలలో..



ఎయిర్‌బైపాస్‌రోడ్డులోని రెడ్ చెర్రీస్ పాఠశాలలో..



అమరావతీనగర్ ఎన్నారైస్ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో..



కొర్లమంగళంలోని మార్గ్ చిన్మయ విద్యాలయలో..



భాష్యం స్కూల్‌లో...



హథీరాంజీ కాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో..



ఆర్సీ రోడ్డులోని సుధహా కిడ్స్ పాఠశాలలో..



భవానీనగర్‌లోని ప్రతిభా విద్యాలయలో..



శ్రీసరస్వతీ విద్యానికేతన్ విద్యాసంస్థల్లో..



కపిలతీర్థం రోడ్డులోని కేపీవీస్ కిడ్స్ వరల్డ్‌లో..



మంగళంలోని క్రిసెండో పాఠశాలలో..

క్రిస్టియన్ కార్పొరేషన్ పాలకమండలిని నియమించండి

– టీడీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వై.ప్రవీణ్

తిరుపతి రూరల్ : రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్, పాలకమండలిని నియమించాలని టీడీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వై.ప్రవీణ్ కోరారు. ఆమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును శనివారం ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందించారు. క్రిస్టియన్‌లకు త్వరగా సంక్షేమ పథకాలు అందాలంటే పాలకమండలిని నియమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు ప్రభుదాస్, రాజశేఖర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చెరువును అమ్మినవారిపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి రూరల్ : పేరూరు చెరువు స్థలాన్ని అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రొడ్డ చంద్రశేఖర్ డిమాండ్ చేశాడు. శనివారం పేరూరులోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పేరూరు చెరువులో 15 ఎకరాల్లో ప్లాట్లు వేశారని, ప్లాటు రూ.25 వేలు చొప్పున వందలాది మంది అమాయకులకు అమ్మిన కృష్ణవేణియాదవ్, ఆమె అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇల్లు కట్టుకునేందుకు పేద గిరిజనులకు సెంటు భూమి ఇవ్వ లేని అధికారులు ఎకరాల కొద్దీ చెరువును అమ్మేస్తున్నా చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. తహసీల్దార్ విచారణలో చెరువును అమ్ముతున్నట్లు గుర్తించినా, నిందితులపై ఎందుకు చర్యలు తీసుకోకుండా వదిలేశారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.



చంద్రశేఖర్


దుర్గసముద్రంలో ఘనంగా గోపూజ

తిరుపతి రూరల్ : శ్రావణమాసాన్ని పురస్కరించుకుని మండలంలోని దుర్గసముద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార మండలి ఆధ్వర్యంలో శనివారం గోపూజ నిర్వహించారు. ధర్మ ప్రచార మండలి జిల్లా సభ్యుడు రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గోపూజ, అనంతరం కుంకుమ పూజ నిర్వహించారు. పూజలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారికి పసుపు దారాలు, పసుపుకుంకుమలు, గోవింద నామ పుస్తకాలు, తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు శేఖర్, మునిశేఖర్, మునీంద్ర, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గోపూజలో మాజీ ఎమ్మెల్యే మోహన్, ధర్మ ప్రచార మండలి జిల్లా సభ్యుడు రాజ్‌కుమార్


బాసు..చూపే నీ గ్రేసు


ఎస్వీయూ స్టేడియంలో టీటీడీ విద్యార్థుల యోగాసనాలు



స్వేచ్ఛా విన్యాసం

స్వాతంత్ర్య సంబరాలకు తిరుపతి నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. పదాతి దళాల విన్యాసాలు, ఎన్‌సీసీ క్యాడెట్ల రిహార్సల్స్‌తో ఎస్వీయూ స్టేడియం మార్మోగుతోంది. బైక్‌పై వెళ్లే విన్యాసాలు శనివారం అబ్బురపరిచాయి. అగ్నిమాపక సిబ్బంది నిర్వహించిన పరేడ్ ఆకట్టుకుంది.

- సాక్షి, తిరుపతి




అదుర్స్..రిహార్సల్స్




చూపుతిప్పనీయకుండా..







తిరుచ్చిపై సుందర దరహాసం


తిరుచ్చిపై ఊరేగుతున్న సుందరరాజస్వామి

తిరుచానూరు: రుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేతంగా కొలువైన శ్రీసుందరరాజస్వామి వారు శనివారం సాయంత్రం తిరుచ్చిపై తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. స్వామి వారి జన్మనక్షత్రం ఉత్తరాభాద్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని వేకువనే సుప్రభాతంతో మేల్కొల్పి నిత్యకైంకర్యాలు, అభిషేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవేర్లతో కలిసి స్వామి వారు ఊంజల్‌పై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం 6గంటలకు సర్వాలంకార శోభితుడైన స్వామి వారు శ్రీదేవి భూదేవి సమేతంగా తిరుచ్చిపై ఆశీనులై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శన భాగ్యం ప్రసాదించారు. కార్యక్రమంలో ఆర్జితం ఇన్‌స్పెక్టర్ గురవయ్య, అర్చకులు మణి స్వామి ల్గొన్నారు.

భక్తజన సంద్రం





సాక్షి, తిరుమల: వరుస సెలువులతో తిరుమలకొండ భక్తులతో నిండిపోయింది. సర్వదర్శనానికి 16 గంటల సమయం పడుతోంది. అన్ని చోట్లా భక్తులు బారులు తీరారు. అన్నప్రసాదం విభాగం ఆహార పంపిణీలో నిమగ్నమైంది. లగేజీ భద్ర పరిచేందుకూ భక్తులు నిరీక్షించాల్సి వచ్చింది. కల్యాణకట్టల వద్ద తలనీలాలు సమర్పించుకునేందుకు క్యూ కట్టారు. గదుల కోసం భక్తుల అవస్థలు వర్ణనాతీతం. ఖాళీ అయిన గదులు వెనువెంటనే కేటాయించినా తిప్పలు తప్పలేదు.

శకటం..అభివృద్ధి మకుటం!


వ్యవసాయ శాఖ శకటం

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీయూ స్టేడియంలో ఈ నెల 15న జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రదర్శించేందుకు శకటాలు తుదిమెరుగులు దిద్దుకుంటున్నాయి. ఈసారి రాష్ట్ర స్థాయి వేడుకలు తిరుపతిలో నిర్వహిస్తున్న సంగతి తెల్సిందే. ఇందు కోసం ఎస్వీయూ మైదానంలో అవసరమైన ఏర్పాట్లు రెండు వారాలుగా చురుగ్గా సాగుతున్నాయి. ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం రోజు వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధికి, తమ శాఖ పనితీరును ప్రతిభింభించేలా శకటాలు రూపొందించి ప్రదర్శించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఎస్వీయూ స్టేడియంలో నిర్వహించే వేడుకల్లో 12 శకటాలను ప్రదర్శించనున్నారు. ప్రస్తుతం ఈ శకటాలకు కళకారులు తుదిమెరుగులు దిద్దుతున్నారు. ఇవి ఆదివారానికి సిద్ధమవుతాయని అధికారులు ఇదివరకే ప్రకటించారు. 14న ఈ శకటాలతో రిహార్సల్స్ చేయనున్నారు.



కుడి ఎడమైతే..!

- ఎడమ చేతితో విభిన్న నైపుణ్యాలు
- ప్రముఖులు, అధికారులు ఎంతో మంది ఎడమ చేతివాటమే
- నేడు నేషనల్ లెఫ్ట్ హ్యాండర్స్ డే

Extraordinary

కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అన్నారు...ఓ కవి. ఇది అక్షర సత్యం అంటున్నారు నిపుణులు. ఎంతో మంది ఎడమ చేతితో అద్భుతాలు సృష్టిస్తున్నారు. పనులను అలవోకగా చక్కబెడుతున్నారు. ఎడమ చేతివాటం వారు విభిన్న నైపుణ్యాలను కలిగి ఉన్నారు. నేడు నేషనల్ లెఫ్ట్ హ్యాండర్స్ డేను పురస్కరించుకుని 'సాక్షి' ప్రత్యేక కథనం..

చిత్తూరు రూరల్: ఎడమ చేతి వాటం ఉన్న వారిపై ఉన్న కొన్ని అపార్థాలు, అపోహలను తొలగించాలన్న ఉద్దేశంతో ప్రపంచ వ్యాప్తంగా 1976 ఆగస్టు 13న తొలిసారి నేషనల్ లెఫ్ట్ హ్యాండర్స్ డేను నిర్వహించారు. సమాజంలో అధిక శాతం మంది కుడి చేతివాటం వాళ్లే కావడం వల్ల అందుకు అనుగుణంగానే కొన్ని రకాల సాంకేతిక పరికరాలు రూపొందించారు. దీంతో ఎడమ చేతివాటం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో పాటుగా చిన్న వయసు నుంచే ఎడమ చేతివాటంపై సమాజంలో ఒకరకమైన చిన్న చూపు ఉంది. వీటిని అధికగమించి కుడిచేతివాటం వారితో పోటీ పడేలా ఎలా ఎదగాలో తెలియజేసేందుకు నేషనల్ లెఫ్ట్ హ్యాండర్స్ డే నాడు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

అనుకూలతలు..

- ఎడమచేతి వాటం వాళ్లు కుడిచేతి వాటం వారికంటే 15 శాతం అదనంగా ఆర్జించే పనులు చేస్తున్నారు.
- కుడిచేతివాటం వారితో పొల్చుకుంటే ఎడమ చేతివాటం వారిలో కొన్ని అనుకూలతలు ఉన్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది.
- రైట్ హ్యాండర్స్‌తో పొల్చితే లెఫ్ట్ హ్యాండర్స్ అత్యంత వేగంగా కంప్యూటర్ కీ బోర్డుపై టైప్ చేయగలరు.
- ఆలోచించడంలో, సమస్యలను పరిష్కరించుకోవడంలో రైట్ హ్యాండర్స్ కంటే లెఫ్ట్ హ్యాండర్స్ వేగంగా ఉంటారు.
- ఎడమ చేతివాటం వారు క్రీడల్లో రాణించడానికి ఎక్కువ అవకాశాలుంటాయని సర్వేల్లో వెల్లడైంది. ప్రముఖ టెన్నిస్ క్రీడాకారులంతా ఎడమ చేతివాటం వారే కావడం ఇందుకు ఉదహరణ.
- కళలు, సాహిత్యం సంగీతం ఉద్వేగాలను అదుపులో ఉంచుకోవడంలో నైపుణ్యాన్ని కలిగి ఉంటారని తేలింది.

ప్రముఖులు ..

సౌరబ్ గంగూలీ, బ్రియన్‌లారా, క్రిస్‌గేల్, గిల్‌క్రిస్ట్, యువరాజ్‌సింగ్, శిఖర్‌ధావన్ ఎడమ చేతి ప్రముఖ క్రీడాకారులు. సచిన్ టెండూల్కర్ కుడి చేతి బ్యాట్స్‌మన్ అయినా రాయడం, ఇతర పనులు ఎడమ చేతితోనే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రముఖ నటులు అమితాబ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్ కూడా ఎడమ చేతి వాటం వారే.

వంశ పారంపర్యం



ఎడమ చేతితో రాస్తున్న ఆర్డీఓ కోదండరామిరెడ్డి

చిత్తూరు రూరల్: చిత్తూరు ఆర్డీఓ కోదండరామిరెడ్డికి ఎడమ చేతి రాత వంశ పారంపర్యంగా అలవాటయింది. వారసత్వంగా ఎడమ చేతి వాటం వచ్చిందని చెప్పాలి. కోదండరామిరెడ్డి తాత రంగారెడ్డి ఎడమచేత్తో రాసేవారు. దీంతో ఆయనను చిన్నతనంలోనే అనుకరించడంతో కోదండరామిరెడ్డికి కూడా ఆ అలవాటు వచ్చింది. ఎడమ చేతి రాతను మార్చాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

కారణాలు ఇలా..

ప్రపంచ జనాభాలో 85–90 శాతం మంది రైట్ హ్యాండర్స్ ఉండగా, 7 నుంచి 9 శాతం లెఫ్ట్ హ్యాండర్స్ ఉన్నారు. ఒకటి నుంచి రెండు శాతం రెండు చేతులు వినియోగించే వారు ఉన్నట్లు గణంకాలు చెబుతున్నాయి. జన్యుపరమైన కారణాలే కుడి లేదా ఎడమ అనేది నిర్ణయిస్తాయని నిపుణులు చెబుతున్నారు. కుడి చేతివాటం ఉన్న వారికి మెదడులోని ఎడమ వైపు 90 శాతం ప్రభావంతంగా ఉంటే, లెఫ్ట్ హ్యాండర్స్‌కు మెదడులోని కుడి ఎడమలు సమాన ప్రభావవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు.

లెఫ్ట్ హ్యాండ్ అదృష్టం



తిరుపతి మెడికల్ : వైజాగ్‌కు చెందిన డాక్టర్ వినయ్ కడియాల ఎడమ చేతి రాతతో వైద్యుడిగా ఉన్నతమైన జీవితాన్ని సాగిస్తున్నారు. ఈయన గత ఐదు సంవత్సరాలుగా తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో అనస్థీషియా వైద్యుడిగా సేవలందిస్తూ గుర్తింపు పొందారు. ఎడమచేతి రాత దినోత్సవం సందర్భంగా 'సాక్షి'తో మాట్లాడుతూ ఊహ తెలియని నాటి నుంచి తనకు ఎడమచేతితోనే రాయడం అలవాటైందని తెలిపారు. ప్రతి ఒక్కరికి జీవితంలో ఏదోఒక రూపంలో అదృష్టం ఒకేసారి వస్తుంది. అది నాకు లెఫ్ట్‌హ్యాండ్ రైటింగ్ రూపంలో వచ్చింది.

– డాక్టర్ వినయ్ కడియాల

నా జన్మ ధన్యం



స్విమ్స్ ఆస్పత్రిలో డీటీపీ ఆపరేటర్‌గా కె.సుజాత ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. లెఫ్ట్‌హ్యాండ్ డే సందర్భంగా ఆమెను పలకరించగా,' మా కంటూ ఓ రోజు ఉండడం సంతోషంగా ఉంది' అని ఆనందం వ్యక్తం చేశారు. చిన్న వయసు నుంచి లెఫ్ట్ హ్యాండ్ అలవాటైందని, అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

-కె.సుజాత, డీటీపీ ఆపరేటర్, స్విమ్స్

ఇదో మధురానుభూతి



నాపేరు రాజేష్, స్విమ్స్ ఆస్పత్రిలో 9 సంవత్సరాలుగా డీటీపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాను. 'లెఫ్ట్‌హ్యాండ్‌తో పనిచేయడం ఓ మధురానుభూతి. ఎంత ఒత్తిడి ఉన్నా సులువుగా అయిపోతుంది. ఇతరులతో పోల్చితే ల్ఫ్ట్‌హ్యాండ్ అలవాటు అదృష్టమే' అని చెప్పాలి.


-ఎం.రాజ , డీటీపీ ఆపరేటర్, స్విమ్స్

కుటుంబమంతా..



వరదయ్యపాళెం : వరదయ్యపాళెంలోని ప్రజావైద్యశాల పేరిట క్లినిక్ నడుపుతున్న నెల్లూరు సురేష్ ఎడమచేతితో వైద్యం చేస్తారు. మండలంలోని అయ్యవారిపాళెంకు చెందిన సురేష్ తన చిన్ననాటి నుంచే భోజనం మినహా మిగిలిన పనులన్నీ ఎడమచేతితోనే చేస్తున్నారు. అంతేకాదు ఆయన తల్లి, తండ్రి, అన్న, తమ్ముడు కూడా ఎడమచేతి వాటం వారే. ఎడమచేతితోనే ఇంజక్షన్లు చేయడం, వైద్యం అందిస్తున్నారు. 21 ఏళ్ల వయసులో బంధువుల వివాహంలో భోజనాల వద్ద వడ్డింపులలో తాను ఎడమచేతితో వడ్డిస్తుండగా అక్కడ కొందరు తనను మరోలా చూడడంతో అప్పటి నుంచి వడ్డింపుల జోలికి వెళ్లడంలేదని ఆయన తెలిపారు. చాలా మంది ఎడమ చేతితో ఏదైనా చేస్తే సెంటిమెంట్‌గా భావిస్తున్నారన్నారు.

ఆత్మవిశ్వాసం ఎక్కువ



నారాయణాద్రి హాస్పిటల్‌లో నర్సింగ్ సేవలు అందిస్తున్నాను. సాధారణంగా లెఫ్ట్‌హ్యాండ్ అలవాటు ఉన్నవాళ్లలో ఆత్మవిశ్వాసం మెండుగా ఉంటుంది. లెఫ్ట్‌హ్యాండ్‌తో వైద్య సేవలు అందించడం ఓ ప్రత్యేకతగా ఉంటుంది.

– కె.జమున, నర్సు, నారాయణాద్రి హాస్పిటల్

దేవుడిచ్చిన వరం



శరీరంలో అన్ని అవయవాలు సమానమే. దేనికి ఏదీ పోటీ కాదు. అయితే రైట్ హ్యాండ్ వారితో పోల్చితే లెఫ్ట్‌హ్యాండ్‌తో రాయడం, ఇతరత్రా పనులు చేయడం ఓ మధురానుభూతిగా ఉంటుంది. ల్ఫ్ట్‌హ్యాండ్‌తో విద్య దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తాను.

– డాక్టర్ ఖాదర్ ఫాహిమ్, నారాయణాద్రి హాస్పిటల్

చిన్నప్పటి నుంచి ఇదే సిలబస్



యాదమరి మండలం చిన్నిరెడ్డిపల్లె పాఠశాల ఉపాధ్యాయుడు తులసీప్రసాద్ ఎడమ చేతివాటంలోనే పాఠాలు చెబుతారు. ఎడమ చేతివాటాన్ని తప్పించాలని చిన్నప్పుడు తల్లిదండ్రులు ఎంత ప్రయత్నించినా సాధ్యపడలేదు. ఇప్పుడు టీచర్‌గా బోర్డుపై ఎడమ చేత్తోనే రాస్తూ పాఠాలు చెబుతున్నారు.

బోర్డుపై ఎడమ చేత్తో రాస్తున్న తులసీ ప్రసాద్

రాతలో రాణిస్తున్న విద్యార్థులు



మదనపల్లె సిటీ : వారందరూ ఎడమచేతిలో రాస్తారు. అదే చేతితో అన్ని పనులు చేసుకుంటారు. రాతలోనూ రాణిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. వీరంతా మదనపల్లె పట్టణం మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. అర్షద్ పదో తరగతి, అల్ఫియా అంజుమ్ ఏడో తరగతి, షేక్ షాదియా యాస్మిన్ ఏడవ తరగతి, సుమియా ఏడవ తరగతి చదవుతున్నారు.

షోకేస్ చకచకా కట్టేస్తారు..



ఈయన పేరు షోకేసుల జక్కన్న. పాకాల మండలం చెన్నుగారిపల్లె తాపీ మేస్త్రీగా ఈయనకు మంచి పేరుంది. మండలంలోనే గాక చుట్టుపక్కల మండలాల్లో కూడా షోకేస్‌లు చేయడంలో జక్కన్న అని పేరు తెచ్చుకున్నాడు. చిన్ననాటి నుంచే ఎడమ చేతి వాటం ఉంది. ఇతను తాపీ మేస్త్రీ పని నేర్చుకునే సమయంలోనే షోకేష్‌లు కట్టడంలో ఎడమ చేతితోనే ప్రావీణ్యం సాధించాడు.


రాయడం అదృష్టం



యాదమరి మండలం గుట్టపై హరిజన వాడ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగాను, ఎస్టీయూ అధ్యక్షుడుగా ఉన్న బాలచంద్రారెడ్డి పనులన్నీ కుడి చేత్తో చేస్తారు. రాసేది మాత్రం ఎడమచేతితోనే. చిన్నప్పుడు ఎడమ చేతి రాతను మార్చాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రయత్నించినా వీలుకాలేదు. టీచర్‌గా బోర్డుపై ఎడమ చేత్తోనో రాస్తూ పాఠాలు చెబుతున్నారు.

బాలచంద్రారెడ్డి

ఆటల్లో అదుర్స్



ఇమ్రాన్

చేయి ఏదైనా ఒక్కటే కృషి ఉంటే రాణిస్తామని, ఎడమ చేతివాటం మరింత కలిసి వస్తుందని క్రీడాకారుడు ఇమ్రాన్‌బాష నిరూపిస్తున్నారు. ఇమ్రాన్ క్రికెట్ ఆడేటప్పుడు ఫీల్డర్లు కుడివైపు నుంచి ఎడమ వైపునకు పరుగులు తీస్తారు. ఎడమ చేతివాటంతోనే మంచి బ్యాట్స్‌మెన్‌గా రాణించడంతో జిల్లా టీంలో కూడా కెప్టెన్‌గా అవకాశం వచ్చింది. పీలేరు నియోజకవర్గ క్రికెట్ అసోసియేషన్‌లో కూడ ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. -కలకడ

లెఫ్ట్ హ్యాండే నాబలం



పూతలపట్టు: పుట్టుకతోనే ఎడమ చేతి అలవాటు అయ్యింది. ఆ చేతితోనే అన్ని పనులు చేస్తున్నాను. రాయడం, క్రీడలూ అన్నీ ఎడమ చేతితోనే. నా బలం ఎడమ చేతిలోనే ఉంది. క్రికెట్‌లో బౌలింగ్, బ్యాంటింగ్ చేయాలంటే నన్నే కోరుకొంటారు. ఎడమ చేతితోనే ఎదుటి బ్యాట్స్‌మెన్‌కు ముప్పుతిప్పలు పెట్టిస్తాను అంటున్నాడు పూతల పట్టుకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న నరేంద్రసింగ్. -పూతలపట్టు.

తాత అలవాటు వచ్చింది..



పాకాల పట్టణంలో నూర్ మటన్ షాపు నిర్వహిస్తున్న ఎస్.దౌలత్‌బాషా ఎడమచేతి వాటంలో ఏ పనైనా ఇట్టే చేసేస్తాడు. దుకాణంలో ఇతనే మటన్ కట్ చేస్తాడు. తన తాత అలవాటు తనకు వచ్చిందని ఆయన చెబుతున్నారు. ఎడమ చేతిలో పనులు చేయడం చాలా సులభమని పేర్కొంటున్నారు.

మటన్ కట్ చేస్తున్న దౌలత్‌బాషా

రైటింగ్ లెఫ్ట్..బ్యాటింగ్ రైట్




బి.కొత్తకోట: హంద్రీ–నీవా ప్రాజెక్టు మదనపల్లె సర్కిల్–3 సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న రామిరెడ్డిగారి మురళీనాథరెడ్డిది విభిన్నమైన శైలి. కర్నూలు జిల్లాకు చెందిన ఈయనకు చిన్నప్పటి నుంచి ఎడమ చేతి రాతే. ఎడమచేతితోనే రికార్డులు రాయడం, సంతకాలు చేయడం చకచకా చేసుకు పోతారు. క్రికెట్ ఆడేటప్పుడు బ్యాటింగ్ కుడిచేతితో చేస్తే, బౌలింగ్ ఎడమచేతితో చేస్తారు. మిగిలిన ఆటలన్నీ అందరిలా కుడిచేతితోనే ఆడతారు.

మురళీనాథరెడ్డి



Colour Full Night



విద్యుద్దీపాలంకరణలో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల రోడ్డు



విద్యుత్ కాంతులీనుతున్న తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయం

త్రివర్ణ శోభితం

తొలిసారిగా రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలకు తిరుపతి ఆతిథ్యమిస్తోంది. ఎస్వీ యూనివర్సిటీ తారక రామ స్టేడియంలో జెండా పండుగకు ఏర్పాట్లు శరవేగంగా పూర్తవుతున్నాయి. తిరుపతి నగరాన్ని అందంగా మారుస్తున్నారు. ప్రధాన కూడళ్లు, పార్కులు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు రంగు రంగుల విద్యుత్ బల్బులతో వెలిగిపోయేలా అలంకరిస్తున్నారు. –తిరుపతి



ఎస్వీయూ పరిపాలన భవనం



విద్యుద్దీపాలంకరణలో ఎస్వీయూనివర్సిటీ రోడ్డు